సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
శుక్రవారం 2 ఫిబ్రవరి 2024 : పేజీలు 8

శిల్పారామంలో సందడిగా నేషనల్ హ్యాండ్లూమ్ ఎక్స్ పో...

## ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు



మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్ లోని శిల్పారామంలో నేషనల్ హ్యాండ్లూమ్ ఎక్స్ ఫో లో పలు రాష్ట్రాలకు చెందిన చేనేత కళాకారులు ఆకట్టుకునే స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. ప్రతి రోజు ఉదయం 10.30 నుండి రాత్ర 8 గంటల వరకు వివిధ రకాల చేనేత వస్త్రాలతో స్టాల్స్ అందుబాటులో ఉండనున్నాయి.అదేవిధంగా సాయంత్రం హంపి థియేటర్ లో నిర్వహించిన మురారి రామ్ మోహన్ రావు శిష్య బృాఎందం ప్రదర్శించిన కూచిపూడి నృాఎత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. వినాయక కౌతం, భామాకలాపం, కొలువైతివారంగా సాయి, కృాఎష్ణ శబ్దం, పూజ నృాఎత్యం, గణేశా కౌతం, రామాయణ శబ్దం, శివ స్తుతి, బృాఎందావనం, జతిస్వరం మొదలైన అంశాలను హన్సిక, రసజ్ఞ, శ్రీపాద, దీక్షిత, అవంతిక, శ్రీకృాఎతి, వంశిక , సాయి గాయత్రీ ప్రదర్శనలు ప్రదర్శించి మెప్పించారు.



# సర్కార్ భూములకు కంచెపడేనా...

▶▶ మాజీ మంత్రి మల్లారెడ్డి అండతో టీఆర్ఎస్ నేతల భూకబ్జాలు... ▶▶ టీఆర్ఎస్ నేతలకు వత్తాసు తహసీల్దార్.. ▶▶ వేల కోట్లు విలువచేసే ప్రభుత్వ భూముల అన్యాక్రాంతంపై సీఎం దృష్టి పెడుతారా... ▶▶ మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఉన్నట్టా లేనట్టా... ▶▶ స్థానిక కాంగ్రెస్ నేతలు కబ్జా స్థలాన్ని చూపిస్తూ ప్రెస్ మీట్‌లో తెలిపినా దృష్టి పెట్టని జిల్లా కలెక్టర్





సిటీ క్రైమ్ మేజర్ న్యూస్: దొరల పాలన తర్వాత బంగారు తెలంగాణలో గనులు ఉంటాయనుకుంటే రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు తెలిపిన విషయం అందరికీ తెలిసిందే. అయితే రాష్ట్రాన్ని ప్రగతి పథంలో తీసుకువెళ్లేందుకు కాంగ్రెస్ తీవ్ర స్థాయిలో కసరత్తు చేస్తుంది ఆరు గ్యారంటీలలో ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకు అందిస్తామని తెలంగాణ ప్రభుత్వమంతా ఒక్కటై ఆరు గ్యారంటీలను అమలు చేసే పనిలో పడింది. మిగతా 2లో

సైబరాబాద్ కమిషనరేట్‌లో ఘనంగా ప్రారంభమైన

# స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2024

ప్రారంభించిన సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో గురువారం పరిధిలో పోలీసు క్రీడలు ప్రారం భమయ్యాయి. సైబరాబాద్ 6 వ వార్షికోత్సవ క్రీడలు ఘనంగా ప్రారంభమైంది.ఈ క్రీడలను సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మహంతి ప్రారం భించారు. పోలీసు అధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మిగతా 2లో

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలి

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ఫిబ్రవరి 3వ తేదీన ఎన్ కే ఎన్ ఆర్ లో కూకట్ పల్లి బిఆర్ఎస్ పార్టీ విస్తృాఎత స్థాయి కార్యకర్తల సమావేశానికి సంబంధించిన ఏర్పాట్లను కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు, బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా పరిశీలించారు. ఈ సమావేశానికి వచ్చే కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భోజన ఏర్పాట్లు సవ్యంగా జరిగేటట్లు చూడాలని ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు సూచించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశానికి కూకట్ పల్లి నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు మహిళా నాయకులు పెద్ద ఎత్తున విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా ఆయన కోరారు.

# సర్కార్ భూములకు కంచెపడేనా...







**మొదటిపేజీ తరువాయి...** నగరానికి అతి సమీపంలో ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు అందించాలనుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి కలలు కొంతమంది భూ కబ్జాదారులు స్థానిక తహసిల్దార్ సయ్యద్ అబ్దుల్ మతిన్ కాలరాస్తున్నారు సర్వేనెంబర్ 102 లోని ప్రభుత్వ భూమి కబ్జాకు గురై అందులోని నాలాను సైతం వదలని కేటుగాళ్లు నాలాను మట్టితో పూర్చేశారు కాప్రా ఎమ్మార్వో మతిన్ ఆధ్వర్యంలోనే ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతున్నాయని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షుడు పత్తి కుమార్ మండిపడ్డారు కబ్జాకు గురైన స్థలాన్ని నాలాని చూపిస్తూ మీడియా సమావేశంలో తెలిపినా అధికారులు స్పందించకపోవడంతో ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తానని సూర్య పత్రికకు తెలిపారు. మాజీ మంత్రి మల్లారెడ్డి భూ కబ్జాల పర్వం అందరికీ తెలిసిందే ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్నా కూడా తన అనుచరులు జవహర్ నగర్ ప్రాంతంలోని సర్వేనెంబర్ 681, 675 ప్రభుత్వ భూములను కబ్జా కాదు ఏకంగా వెంచర్లుగా మారుస్తూ 80 గజాల ప్లాట్లుగా విభజిస్తూ అమాయక ప్రజలకు లక్షల్లో అమ్ముతూ కోట్ల రూపాయల దండుకుంటున్నారు. సర్వేనెంబర్ 476, 501 లోని 5 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని స్థానిక టిఆర్ఎస్ నేత దర్జాగా కబ్జా చేసి స్విమ్మింగ్ ఫూల్ ఫార్మ్ హౌస్ కట్టించుకున్నారంటే కబ్జాలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు నిరుపేదలకు నిరుద్యోగులకు చాలీచాలని జీతాలతో ఉండటానికి గూడు లేక పొట్ట చేత పట్టుకొని తిరిగి తమ గ్రామాలకు వెళ్ళిపోతున్న వారు ఎంతోమంది అలాంటివారికి కాంగ్రెస్ ప్రభుత్వం లో న్యాయం జరుగుతుందని తమకు ఉద్యోగాలు వస్తాయని ఇందిరమ్మ ఇండ్లు ఇస్తారని ఆశగా చూస్తున్న వారికి కాంగ్రెస్ ప్రభుత్వం జవహర్ నగర్ లోని భూ కబ్జాదారులపై ఉన్నత స్థాయి విచారణ జరిపి ప్రభుత్వ స్థలాలను కాపాడి తమకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని జవహర్ నగర్ ప్రాంత వాసులు సీఎం రేవంత్ రెడ్డిని కోరుతున్నారు.

### సైబరాబాద్ కమిషనరేట్‌లో ఘనంగా ప్రారంభమైన

# స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2024





**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... ముందుగా స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో పాల్గొంటున్న సిబ్బందిని అభినందించారు. పోలీసు సిబ్బంది అందరూ తప్పకుండా స్పోర్ట్స్ ఈవెంట్స్ లో పాల్గొనాలని కోరారు. సీనియర్ ఆఫీసర్లు కూడా ఏదైన ఒక ఈవెంట్ లో పాల్గొని స్పోర్ట్స్ మీట్ ను విజయవంతం చేయాలని కోరారు. పోలీసులు విధుల్లో ఒత్తిడి నుంచి బయటపడడానికి క్రీడలు తోడ్పడతాయన్నారు. పోలీసులు శారీరక దృఎఢత్వాన్ని కాపాడుకోవడానికి క్రీడలు దోహదపడతాయన్నారు. క్రీడలు ఆరోగ్యంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తాయన్నారు. పోలీసు సిబ్బంది శాంతిభద్రతల పరిరక్షణలో నిత్యం బిజీగా ఉన్నప్పటికీ వారి ఆరోగ్యం, మానసికోల్లాసం కోసం ప్రతీ సంవత్సరం యాన్యువల్ స్పోర్ట్స్ మీట్ ను నిర్వహించడం జరుగుతుందన్నారు. తెలంగాణ పోలీసు సిబ్బంది ఎన్నో ప్రతిష్టాత్మకమైన అవార్డులు అందుకున్నారన్నారు. 3 రోజుల పాటు జరిగే ఈ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ను తమ కుటుంబసభ్యులతో కలిసి వచ్చి వారి టీమ్ లను ఉత్సాహపరచాలన్నారు.సైబరాబాద్ సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఏడీసీపీ షమీర్ మాట్లాడుతూ... ఫిబ్రవరి 1 నుండి 3 వ తేదీవరకు జరిగే ఈ క్రీడల్లో వివిధ జోన్ల వింగ్స్ చెందిన పోలీసు క్రీడాకారులు ఉత్సాహంతో పాల్గొంటున్నారన్నారు. పోలీసులు క్రీడల్లో పాల్గొనాలని కోరారు. నిత్య జీవితంలోనూ వ్యాయామాన్ని భాగం చేసుకోవాలన్నారు. 1000 మందికి పైగా పోలీస్ సిబ్బంది ఈ ఈవెంట్స్ లో పాల్గొననున్నారు ఇందులో 150 మందికి పైగా విమెన్ స్టాఫ్ పాల్గొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ డీసీపీ క్రైమ్స్ నర్సింహా కొత్తపల్లి, బాలానగర్ డీసీపీ శ్రీనివాసరావు, ఐపీఎస్., మాదాపూర్ డీసీపీ డాక్టర్ జి.వినీత్, ఐపీఎస్., శంషాబాద్ డీసీపీ నారాయణ రెడ్డి, ఐపీఎస్., రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్, ఐపీఎస్., మేడ్చల్ డీసీపీ నితికా పంత్, ఐపీఎస్., డీసీపీ అడ్మిన్ రవి చందన్ రెడ్డి, ఎలెక్షన్ సెల్ డీసీపీ అశోక్, సైబర్ క్రైమ్స్ డీసీపీ కె. శిల్పవల్లి, ఎస్ఓటిఠ డీసీపీ రషీద్, విమన్ చైల్డ్ సేఫ్టీ డీసీపీ సృఎజనా కర్ణం, రాజేంద్రనగర్ ఏడీసీపీ ర్ష్మి పెరుమాళ్, ఐపీఎస్., సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఏడీసీపీ షమీర్, సిఎస్‌డబ్ల్యూ ఏడీసీపీ శ్రీనివాస్ రావు, ఏడీసీపీ క్రైమ్స్ జి.నరసింహా రెడ్డి, ఇతర ఏడీసీపీలు, ఏసీపీలు, సీఏఓ అకౌంట్స్ చంద్రకళ, సీఏఓ అడ్మిన్ గీత, ఇన్ స్పెక్టర్లు, ఆర్ఐలు, సెక్షన్ల సిబ్బంది, పోలీసు సిబ్బంది, మినిస్టీరియల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్‌లకోసం దళారులను-మధ్యవర్తులను సంప్రదించవద్దు

### ఈస్ట్ జోన్ ఆర్.టి.ఓ. వి. సుభాష్ చంద్రరెడ్డి



సిటీ బ్యూరో,మేజర్‌న్యూస్ః తూర్పు జోన్ పరిధిలో నివసించేవారు డ్రైవింగ్ లైసెన్స్‌లకోసం దళారులను, మధ్యవర్తులను ఆశ్రయించవద్దని,ఏదైనా అను మానాలు ఉంటే,నేరుగా తమ కార్యాల యంలోనున్న సిబ్బందిని సంప్రదించి,తమ అనుమానాలను నివృత్తి చేసుకోవాలని ఈస్ట్ జోన్ ఆర్.టి.ఓ. వి. సుభాష్ చంద్ర రెడ్డి తెలిపారు. గురువారం ఆయన ప్రత్యేకంగా "మేజర్‌న్యూస్"తో మాట్లాడుతూ 18ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరు తప్పని సరిగ్గా డ్రైవింగ్ లైసెన్స్‌ను తీసుకోవాలని, లైసన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం మంచిదికాదని, చట్టరీత్యా నేరమని, తలిదండ్రులుకూడ ఏవరికైతే 18 ఏళ్లు నిండుతాయో,వారికి తమ కార్యాలయంద్వారా తగిన డ్రైవింగ్ లైసెన్స్‌లను ఇప్పించేవిధంగా తగిన చొరవ తీసుకోవాలన్నారు. కొందరు దళారులు,మధ్యవర్తులు తాము డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పిస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పె వారి మాటలు నమ్మవద్దని, లైట్ లర్నింగ్ లైసన్స్‌కోసం మీ సేవలో ముందుగా స్లాట్ బుకింగ్ చేసుకుంటే,లైసెన్స్‌కోసం ఏ తేదిన తమ కార్యాలయానికి రావల్సి ఉంటుందో వాటికి సంబంధించిన పూర్తి సమాచారం మీకు మీ సేవా ద్వారా తెలుస్తోందన్నారు. గతంలో డ్రైవింగ్ లైసెన్స్‌లకోసం మీ సేవా ద్వారా స్లాట్ బుకింగ్ చేసే పద్ధతి అమలులో ఉండేదికాదని, మారుతున్న కాలానికి అనుగుణంగా డ్రైవింగ్ లైసెన్స్ జారీలోకూడ ఎంతో మార్పులు వచ్చాయన్నారు. స్లాట్ బుకింగ్ చేసుకున్న తర్వాత తమ కార్యాలయానికి వచ్చేటపుడు మీ సేవాలో సమర్పించిన అన్ని డాక్యుమెంట్లను తప్పని సరిగ్గా వెంట తీసుకురావల్సి ఉంటుందని,ఒకవేళ అందులో ఏలాంటి డాక్యుమెంట్లు తక్కువగా ఉంటే,అట్టి దరఖాస్తులను ఎం.వి.ఐ. తిరస్కరిస్తారన్నారు. దరఖాస్తుదారులు తప్పని సరిగ్గా రవాణా శాఖ రూపొందించిన నియమ,నిబంధనలను పూర్తిగా పాటిస్తే,డ్రైవింగ్ లైసెన్స్ జారీలో ఏలాంటి జాప్యం లేకుండ సత్వరమే లైసెన్స్‌ను పొందవచ్చున్నారు. కొందరు దళారులు,మధ్యవర్తులు మిమ్మల్ని తప్పుదోవ పట్టిస్తారని,ఆలాంటి వారి మాటలు ఏమాత్రం నమ్మవద్దని, లైట్ లర్నింగ్ ,పర్మినెంట్ టూ వీలర్,ఫోర్ వీలర్ డ్రైవింగ్ లైసెన్స్‌లకోసం తమ కార్యాలయ సిబ్బందిని సంప్రదించాలని,లేదా కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ కౌంటర్‌వద్దనున్న సూపరింటెండెంట్ స్థాయి అధికారినికూడ సంప్రదించవచ్చని ఈస్ట్ జోన్ ఆర్.టి.ఓ. వి. సుభాష్ చంద్ర రెడ్డి కోరారు.

## పంజాగుట్ట నూతన ఎస్‌హెచ్‌ఓగా బాధ్యతలు స్వీకరించిన బండారి శోభన్



సోమాజిగూడ /మేజర్ న్యూస్ : పంజాగుట్ట నూతన ఎస్.హెచ్.వో గా బాధ్యతలు స్వీకరించిన 2007 బ్యాచ్ కి చెందిన ఇన్స్పెక్టర్ బండారి శోభన్ . 2014 దాకా సైబరాబాద్ కమిషనరేట్ లో విధులను నిర్వహించి ఆ తర్వాత నిజామాబాద్ కి బదిలీపై వెళ్లి విధులు నిర్వహించారు . ఆ తర్వాత 2020లో 317 జీవో కారణం గా తిరిగి హైదరాబాద్ కి బదిలీ పై వచ్చారు. 2022 నుంచి 2023 వరకు ఒక సంవత్సరం యూ.ఎన్ పీస్ మిషన్ లో భాగంగా ఆఫ్రికా లో వీధులు నిర్వహించారు. తదనంతం నగర కమిషనర్ కార్యాలయం లో వీధులు నిర్వహించారు.కాగా ఇటీవల జరిగిన బదిలీల ప్రక్రియ లో పంజాగుట్ట పోలిస్ స్టేషన్ కి బదిలీ పై వచ్చి గురువారం భాద్యతలు స్వీకరించారు. విధుల పట్ల పూర్తి స్థాయిలో శ్రద్ధ వహించి ప్రజలకు ఉత్తమ మైన సేవలను అందించేందుకు కృఎషి చేస్తానని ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. బాధితుల కు న్యాయం చేసేందుకు 24 గంటలు వారికి అందుబాటు లో వుంటానని, బాధితులు నేరుగా తనను సంప్రదించ వచ్చని తెలిపారు.

## సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా ప్రత్యేక చర్యలు : హనుమంత్ రెడ్డి

నిజాంపేట్ మేజర్ న్యూస్ : స్థానికంగా నెలకొన్న ప్రతి సమస్యను శాశ్వతంగా ఎప్పటికప్పుడు పరిష్కరించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో 126వ డివిజన్ జగదిరిగుట్టలో డ్రైనేజీలు వాటర్ అదేవిధంగా రోడ్లు మరమ్మత్తులు ఏవైతే ఉన్నాయో అవి ఏ విధంగా ఉన్నాయన్న విషయం గురించి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ లోని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి విచ్చేసి వీటన్నిటిని పరిశీలించారు. దీనికి పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పుర ప్రముఖులు అందరు కూడా స్పందించి వారి యొక్క బాధలను పది సంవత్సరాల నుండి చేయని పనులను కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత చేపిస్తారని ఆశించి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# శివ స్వాములకు ముద్దగౌని సతీష్‌కుమార్ వితరణ

## నిత్యావసర సరుకులు అందజేసిన ముద్దగౌని

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమంచి సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు తమ వంతుగా సేవా కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసర ం ఉందని తద్వారా శాంతి సమాజం కోసం కృషి చేయాలని ఆధ్యాత్మిక వేత్త, సామాజిక సేవకులు, శ్రీ మల్లికార్జున భక్త సమాజం అధ్యక్షులు ముద్దగౌని సతీష్‌కుమార్ గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. నిరంతరం ఆధ్యాత్మిక సేవలో ఉంటు తన వంతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు అన్నదానాలు, స్వాములకు నిత్యావసర సరుకులు అందజేత, వసతి సౌకర్యాలు ఏర్పాటు చేస్తు కూడా హంగు ఆర్భాటం లేకుండా ప్రచారానికి దూరంగా ఉంటున్న బిసి సంక్షేమ సంఘం నాయకులు ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ బుధవారం ఎల్బీనగర్‌లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో శివ స్వాములకు నిత్యాన్నదానం కోసం బియ్యం పంపిణీ చేశారు. చేసిన సహాయం చెప్పుకోవడానికి కూడా ఇష్టపడని సతీష్‌కుమార్ ఆధ్యాత్మిక సేవలో భగంగా తనకున్న దాంట్లో నలుగురికి సహాయ పడాలనే సంకల్పంతో నిత్యావసర సరుకులు పంపిణి చేశానన్నారు. భగవంతుడు అందించే మంచి ఆరోగ్యం, సహాయం చేసే గుణమే మనస్సుకు ఎంతో సంత్రప్తిని కలుగ జేస్తుందని ఈసందర్భంగా ముద్దగౌని సతీష్‌కుమార్ తెలిపారు.

### వెల్ నెస్ ర్యాలీ, అవగాహన ప్రచారం కోసం హైదరాబాద్ చేరుకున్న సిద్ధ అంబాసిడర్లు



హైదరాబాద్ , మేజర్ న్యూస్ప్రా:చీన భారతీయ వైద్య విధానాన్ని ప్రోత్సహించాలనే అంకితభావాన్ని, నిబద్ధతను చాటుతూ సిద్ధ అంబాసిడర్స్‌పేరొందిన బైకర్ల బృందం ఢిల్లీ నుంచి కన్యాకుమారి వరకు 20 రోజుల యాత్రలో భారీ ర్యాలీ, అవగాహన కార్యక్రమంతో హైదరాబాద్ చేరుకుంది.వైషా హోస్టల్లో జరిగిన ఈ కార్యక్రమంలో సిద్ధ ఔషధాల ప్రయోజనాల గురించి మరింత తెలుసుకోవడానికి పెద్ద సంఖ్యలో ప్రేక్షకులు ఆసక్తి కనబరిచారు. ముఖ్య అతిథి, ఐఎం పిసిఐపిఎస్ డైరెక్టర్ డాక్టర్ వై.శ్రీనివాసులు మాట్లాడుతూ, ఈ సాంప్రదాయ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ గురించి అవగాహన కల్పించడానికి సవాలు వాతావరణ పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొన్న సిద్ధ అంబాసిడర్ల కృషిని కొనియాడారు.

### సిఐ రవికుమార్‌కు స్వర్ణ కార సంఘం శుభాకాంక్షలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం సిఐగా బాధ్యతలు స్వీకరించిన రవికుమార్‌ను తెలంగాణ రాష్ట్ర స్వర్ణ కార సంఘం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర స్వర్ణ కార సంఘం అధ్యక్షులు బ్రహ్మశ్రీ వింజమూరు రాఘవాచారి, రాష్ట్ర కార్యదర్శి రాగిఫణి సతీష్‌కుమార్, సహాయ కార్యదర్శి పోతకమూరి రమేష్ చారి, సభ్యులు ముత్తోజు బ్రహ్మచారి, లక్ష్మణ్‌చారి, వన్నోజు సాయి ప్రకాష్‌లు సిఐ రవికుమార్‌కు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సత్కరించారు.

### 'గాంధీలో రోగులపై సెక్యూరిటీ దాడులు వద్దు'

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ః గాంధీ ఆసుపత్రి అంటేనే పేదల ఆసుపత్రి. పేదవారు, మధ్యతరగతిప్రజలు,అనాథలు అభాగ్యులు వైద్యానికి వచ్చే చోటు.ఓపీ బ్లాక్‌లో ప్రతిరోజు పెద్దసంఖ్యలో వైద్యం కోసం ఆరోగ్యసేవలకోసం పేదలు వస్తుంటారు.అడుగడుగున భారీ క్యూలల్లో రోగులు,వారి బంధువులు నిల్చోవాల్సి వస్తుంటుంది. అన్ని కౌంటర్ల వద్ద భారీ క్యూలు ఉంటున్నాయి.ఈ సందర్భాల్లో సెక్యూరిటీసిబ్బందికి,రోగులకు మధ్య వాగ్వావాదం తరచూ జరుగుతుంది.ఇది శృతి మించి దాడుల వరకు సాగుతుంది.ఎంతో సంయ మనం పాటంచాల్సిన సెక్యూరిటీ ఎంతో వ్యయప్రయాసలకు ఓర్చి వైద్యం కోసం వస్తున్న రోగులపై దాడి చేస్తున్నసంఘటనలు తరచూ కన్పిస్తు న్నాయి.ప్రైవేటు ద్యోగాలు చేస్తూ,వైద్యం కోసం ఎంతో సమయం కెటాయించి రోగులు వస్తుం టారు. గంటలతరబడి క్యూలైన్లలో నిల్చోవల్సి వస్తుంది. రోగులపై మానవ తాదృక్పథంతో సెక్యూరిటీ సిబ్బంది వ్యవహరిం చాలి.గాంధీ మహాసముద్రంలో రోగులు ఒంటరి వారు సెక్యూరిటీ, సిబ్బంది కల్సికట్టుగా ఉంటారు.దీంతో రోగులపై దాడిని అడ్డుకునేవారు ఉండరు. బాధితుల పక్షాన ఎవరైనా మాట్లాడితే వారిపై కూడా సిబ్బంది,సెక్యూరిటీ దురుసుగా ప్రవర్తిస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు.పోలీసులు,సెక్యురిటీ,గాంధీసిబ్బందిపేద రోగులపట్ట దురుసుగాప్రవర్తించక,సంయమనం పాటించాలని ప్రజలు కోరుతున్నారు.రోగులు కూడా పరిస్థితులను అర్థం చేసుకుని సెక్యూరిటీ,సిబ్బందికి సహకరించాల్సిన అవసరం కూడా ఉంటుంది.

### శ్రీనివాస్‌నగర్ కాలనీలో పశువుల దొడ్డిని తొలగించాలి : నాగేష్

గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 01) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీలో పశువుల దొడ్డిని తరలించాలి.

**IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE,CITY CIVIL COURT, AT: HYDERABAD.**
OS.NO. 242 of 2024
BETWEEN:
G.Radhika Alias pokala radhika and others ...PLAINTIFFS
AND
The Tehsildar Musherabad and all concern ... DEFANDANTS
To:
1.The tehsildar Musheerabad mandal Hyderabad T.s
2. All concern
NOTICE
PLEASE TAKE NOTICE that the above said Plaintiff has filed the above suit against you before this Hon'ble court and this Honble court has directed for service of Notice to you. The above case is posted for your appearance on 15-03-2024 at 10:30 AM either in person or through an Advocate, failing which the matter will be decided as per law.
// BY ORDER OF THE COURT //
**SK.SUBHAN JAVEED,**
ADVOCATE,
R/o. Flat NO.402, Keerthi Enclaves, Hyderguda, Hyderabad.T.S.
Cell: 9849117697

# బ్యాగులు రూ. బిపిసిఎల్ నుండి 1800 డి. సి ఫాస్ట్ ఈ .వి ఛార్జర్‌ల కోసం 120 కోట్ల ఆర్డర్ ను సొంతం చేసుకున్న సర్వోటెక్ పవర్ సిస్టమ్స్ లిమిటెడ్




సోమాజిగూడ/మేజర్ న్యూస్: భారతదేశంలో ప్రముఖ ఈ .వి. ఛార్జర్ ల తయారీ సంస్థ సర్వోటెక్ పవర్ సిస్టమ్స్ లిమిటెడ్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బిపిసిఎల్) నుండి 1800 డి.సి ఫాస్ట్ ఈ .వి ఛార్జర్‌ల కోసం ప్రధాన ఆర్డర్‌ను పొందింది. రూ.120 కోట్ల విలువైన ప్రాజెక్ట్‌లో సర్వోటెక్ తయారీ, సరఫరా, వ్యవస్థాపన మరియు వ్యూహాత్మకంగా ఈ 1800 ఈ .వి ఛార్జర్‌లను దేశవ్యాప్తంగా, ముఖ్యంగా ప్రధాన నగరాల్లోని బిపిసిఎల్ పెట్రోల్ పంపుల వద్ద, బిపిసిఎల్ -డ్రైవ్ ప్రాజెక్ట్‌లో భాగంగా అమలు చేస్తారు. విస్తృతమైన ఈ.వి ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను ప్రోత్సహించడంలో ఈ చర్య కీలకమైన దశ. ప్రాజెక్ట్ 60కే. డబ్లు మరియు 120 కిలోవాట్ రెండు ఛార్జర్ వేరియంట్‌లను కలిగి ఉంది మరియు సర్వోటెక్ ఈ విస్తృతమైన ప్రాజెక్ట్‌ను 2024 చివరి నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది, ఇది దేశం యొక్క అభివృద్ధి చెందుతున్న ఈ .వి పర్యావరణ వ్యవస్థకు దోహదం చేస్తుంది. ఈ చొరవ ఇ-మొబిలిటీ టచ్‌పాయింట్‌లను ఏర్పాటు చేయడం, లావాదేవీలను ఆప్టిమైజ్ చేయడం, లభ్యతను మెరుగుపరచడం, ఆవిష్కరణను సులభతరం చేయడం మరియు ఈవీయూజర్‌ల కోసం నావిగేషన్‌ను సులభతరం చేయడం. విస్తరిస్తున్న ఈ.వి ఛార్జింగ్ నెట్‌వర్క్‌కు అనుకూలమైన యాక్సెస్‌ను నిర్ధారించడం లక్ష్యంగా పెట్టుకుంది.ఈ ప్రకటనపై సర్వోటెక్ పవర్ సిస్టమ్స్ లిమిటెడ్ డైరెక్టర్ సారిక భాటియా వ్యాఖ్యానించారు, సహకారంతో భారతదేశం యొక్క - మొబిలిటీ విప్లవాన్ని వేగవంతం చేయడంలో మేము ఎంతో గర్విస్తున్నాము. మా భాగస్వామ్యం దేశవ్యాప్తంగా ఈ.వి యజమానులకు ఈ .వి ఛార్జింగ్‌ను అందుబాటులోకి తెచ్చే డైనమిక్ ఈ .వి ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయడంపై దృష్టి పెడుతుంది. అత్యాధునిక డి.సి ఫాస్ట్ ఈ .వి ఛార్జర్‌ల ద్వారా, సర్వోటెక్ పవర్ సిస్టమ్స్ ఈ -మొబిలిటీ రంగంలో భారతదేశం యొక్క ప్రతిష్టాత్మక లక్ష్యాలను సాకారం చేయడంలో కీలక పాత్ర పోషించాలని లక్ష్యంగా పెట్టుకుంది, దేశాన్ని ఈ.వి-శక్తితో కూడిన దేశంగా మార్చడానికి దగ్గరగా తీసుకువస్తుంది.

### థింకింక్ పిక్చర్స్ లిమిటెడ్ యుఏఈలో ప్లాట్‌ఫారమ్ కంపెనీని ప్రారంభించడంతో అంతర్జాతీయ కార్యకలాపాలతో పరిధి విస్తరణ

సోమాజిగూడ/మేజర్ న్యూస్: గ్లోబల్ ఎంటర్‌టైన్‌మెంట్ పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న థింకింక్‌పిక్చర్స్ లిమిటెడ్, యునైటెడ్ అరబ్‌లో అత్యాధునిక వి. ఎఫ్ .ఎక్స్ మరియు ఓ.టి.టి ప్లాట్‌ఫారమ్ కంపెనీని స్థాపించడంతో అంతర్జాతీయ మార్కెట్‌లోకి తన వ్యూహాత్మక విస్తరణను ప్రకటించడం సంతోషంగా ఉందని సంస్థ ప్రతినిధులు తెలిపారు . ఎమిరేట్స్ వి.ఎఫ్.ఎక్స్ మరియు పోస్ట్-ప్రొడక్షన్ రంగంలో కొత్త వ్యాపార అవకాశాలను వెంచర్ చేస్తున్నప్పుడు, ఓవర్-ది-టాప్ కంటెంట్ డిస్ట్రిబ్యూషన్ రంగంలోకి ప్రవేశించడం ద్వారా కంపెనీ ప్రయాణంలో ఈ ముఖ్యమైన చర్య కీలకమైన మైలురాయిని సూచిస్తుంది.థింక్‌ఇంక్ చిత్రం - విక్కీ విద్యా కా హూ వాలా వీడియో చిత్రీకరణ ప్రారంభమైంది. డ్రీమ్‌గర్ల్‌లా మంచి హిట్ అవుతుందని అంచనా వేస్తున్నారు. గత సంవత్సరం ప్రారంభంలో, సంస్థ రామ్లాలీ, గూగ్లీ, క్వాక్ శంభు వంటి అనేక చిత్రాలను ప్రకటించింది.అగ్రశ్రేణి సినిమా అనుభవాలను అందించడంలో దృఢమైన నిబద్ధతతో, థింక్‌కింక్‌పిక్చర్స్ లిమిటెడ్ యు.ఏ.ఈకి విస్తరించాలనే నిర్ణయం ప్రపంచ విస్తరణ మరియు వైవిధ్యత కోసం దాని దృష్టితో సంపూర్ణంగా సరిపోయింది. యూ . ఏ .ఈ యొక్క వ్యూహాత్మక స్థానం, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు మరియు అభివృద్ధి చెందుతున్న వినోద పరిశ్రమ సంస్థ యొక్క అంతర్జాతీయ కార్యకలాపాలకు అనువైన కేంద్రం. యూ. ఏ. ఈ లోకొత్తగా స్థాపించబడిన ప్లాట్‌ఫారమ్ కంపెనీ థింకింక్ పిక్చర్స్ లిమిటెడ్ యొక్క ప్రతిష్టాత్మక అంతర్జాతీయ వృద్ధి ప్రణాళికలకు మూలస్తంభంగా పనిచేస్తుంది. ఈ రంగంలో తన విస్తృతమైన అనుభవాన్ని ఉపయోగించుకోవడం ద్వారా అధిక-నాణ్యత విజువల్ ఎఫెక్ట్స్ మరియు పోస్ట్-ప్రొడక్షన్ సేవలకు పెరుగుతున్న డిమాండ్‌ను ఉపయోగించుకోవాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. వెంచర్ ప్రపంచంలోని అన్ని మూలల నుండి క్లయింట్‌లు మరియు ప్రాజెక్ట్‌లను అందించడానికి థింకింక్ పిక్చర్స్ లిమిటెడ్‌ని అనుమతిస్తుంది..విమల్ కుమార్ లాహోటి, థింకింక్ పిక్చర్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో ఈ విస్తరణ మరియు తమ ప్లాట్‌ఫారమ్ కంపెనీని ప్రారంభించడం ప్రపంచ స్థాయి ప్రేక్షకులకు ప్రపంచ స్థాయి వినోద సేవలను అందించడంలో మా అంకితభావానికి నిదర్శనం. మేము ఈ ప్రయాణాన్ని ప్రారంభించడానికి సంతోషిస్తున్నాము మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న మా కస్టమర్‌ల కోసం అసాధారణమైన సినిమా అనుభవాలను సృష్టించడానికి ఎదురుచూస్తున్నామనీ పేర్కొన్నారు.

**CHANGE OF NAME**
I SIDDHARTHA ANAGANI ADDRESS H.NO 16-54 GAYATRI NAGAR, PEERZADIGUDA, GHATKESAR, MEDCHAL-MALKAJGIRI DIST. PIN-500098. CHANGED MY NAME AS SIDDHARDHA ANAGANI S/O SRINIVAS RAO ANAGANI

**CHANGE OF NAME**
I NAGA MALLESWARI KESANI D/O RAMARAO KESANI ADDRESS H.NO 16-54,GAYATRI NAGAR, PEERZADIGUDA, GHATKESAR, MEDCHAL-MALKAJGIRI DIST. PIN-500098 CHANGED MY NAME AS ANAGANI NAGA MALLESWARI D/O RAMARAO KESANI

**IN THE COURT OF THE III ADDITIONAL CHIEF JUDGE CITY CIVIL COURT AT HYDERABAD**
E.P. NO. 2139 OF 2019
IN
O.S. NO 391 OF 2011
BETWEEN.
D Ramesh Bau ...Decree Holder
AND
V.Suguna Devi and Others ...Judgment Debtors
To
1. Yakoob S/o moulana. Aged 38 Years Occ: Pvt Employee R/o Portion of H.no.1-8-701/1/B/1, Padma Colony. Nallakunta. Hyderabad 500044 JDR No.7
2. K.Murali Krishna S/o K.V.Rama RAo. Aged :46 Years Occ: Business, R/o Portion of H. No 1-8-701/1/1B/1 Padma Colony Nallakunta Hyderabad 500044 ...JDR No.8
3. Masula Srinivas S/o M. Satyanarayana, Aged 38 Years occ: Cable Operater R/o.Portion of premises H.No.1-8-701/B/1, Padma Colony, Nallakunta,Hyderabad-500044 ... JDR No.12
4. Srikot Venkatesh, S/o Sailoo aged about 31 years, Occ: Business, R/o Portion of premises H.No.1-8-701/B/1, Padma Colony, Nallakunta, Hyderabad-500044. JDR No. 13.
Please take notice that the Plaintiff filed above Execution petition against Judgment Debtors for in respect of above suit decreed in favour of the Decree holder. The case is posted on 21-02-2024 for your appearance and If you fail to appear on the said date, the matter will be decided accordingly.
//BY ORDER OF THE HON'BLE COURT//
Place: Hyderabad
Dated: 1-2-2024
Sd/ **A. SANJEEVA NARAYAN** *B.A., LL.B*
Advocate, Office: 1-9-18/2/5, Ramnagar X Roads, Ramnagar, Hyderabad-500020, Cell: 9348589496.

**IN THE COURT OF THE HON'BLE XIV ADDITIONAL JUNIOR CIVIL JUDGE :: AT: HAYATHNAGAR**
O.S.No. 25 OF 2024
BETWEEN:
1. Sudha Moola, W/o Late Shiva Prasad Devarakonda Anjaneya Aged about : 48 years, OCC: House Wife,
2. Devakkonda Sloka Manasa, D/o Late Shiva Prasad, Devarakonda Anjaneya Grand Daughter of Late Devarakonda Suguna, aged about 16 yrs, Occ: Student, Represented by the natural Guardian i.e., Sudha Moola, W/o Late Shiva Prasad Devarakonda Anjaneya, 3. Devarakonda Aanjaneya Purna saatvik, C/o. Devarakonda Anjaneya Shiva Prasad, Grand son of Late. Devarakonda Suguna Aged about: 20 years, Occ: Student, All are residing at R/o H.No.34-4-32/2, Plot No.38 & 39, Raghavendra Nagar Colony, Opp To Ammuguda Railway Station, Sainikpuri, VTC: Sainkpuri, Sub District: Tirumalagiri District, Hyderabad. 4. Devulapalli. Gayatri, W/o. Ravi Shanker D/o. Late. Devarakonda Suguna Aged about: 49 years, Occ: House Wife, R/o H.No. 1-4/1, Main Road, Timmarajupalem, West Godavari, A.P. ...Plaintiffs
AND
1. The Tahasildhar, Abdullapurmet Mandal, R.R. Dist. 2. All Concerned ....Defendants
Please take Notice that the Plaintiff herein filed the above suit for Declaration of Legal Heirs of Late. Devarakonda Suguna, W/o, Late. Purna Chander Rao and The Tahasildhar Abdullapurmet Mandal, R.R.District. And All Concerned against you and same is coming up for Defendant No.2 appearance and stand Posted to 12-02-2024 before the above said Hon'ble Court.
You are hereby therefore requested to appear before the above said Hon'ble Court on 12-02-2024 at 10.30. A.M. either in Person or through your Advocate, failing which, the matter will be heard and determined in accordance with the law.
SCHEDULE OF THE PROPERTY
ALL THAT THE piece and parcel of the open land bearing Plot No. 7, and land admeasuring 300 Sq. Yards and 250.80 Sq. Meters in Survey No. 362, Situated at Pasmamla Village, Abdullapurmet Mandal, R.R.District. Under Registration Sub-District, S.R.O. Pedda Amberpet, and bounded by:- NORTH : Plot No.6, SOUTH : 25" Wide Road, EAST : 25' Wide Road WEST :: Plot No.5.
// BY ORDER OF THE COURT//
M/s. **K.SRINIVAS REDDY,** Advocate
Plot No.25, D. No. 11-14-304 Sirinagar Colony, L.B.Nagar, Hyd - 74,
cell No. 9848416541.

# భారత ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కన్వీనర్‌గా సంపంగి పద్మ



జవహర్ నగర్, మేజర్‌న్యూస్: భారత ప్రగతిశీల మహిళా సంఘం(ఐపిఓడ బ్ల్యూ) జాతీయ కన్వీనర్‌గా సంపంగి పద్మ, తెలంగాణ కార్యదర్శిగా పెర్క సునీతలు నియమితులయ్యారు. జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో మూడు విప్లవ మహిళా సంఘాల ప్రతినిధుల సభ నిర్వహించారు. పీఓడబ్ల్యూ (విముక్తి) ఎం పుణ్యవతి, పీఓడబ్ల్యూ ( స్త్రీ విముక్తి రాంచంద్రన్) బి పావని, అఖిల భారత విప్లవ మహిళా సంఘం సంపంగి పద్మల అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా సిపిఐ(ఎం ఎల్ ) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటి కార్యదర్శి మల్లెపల్లి ప్రభాకర్ హజరయ్యారు. ఈసందర్భంగా మూడు విప్లవ మహిళా సంఘాలను విలీనం చేశారు. చేసి ఇకమీదట ఇండియన్ ప్రోగ్రేసిఇవ్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఉమెన్స్ (భారత ప్రగతిశీల మహిళ సంఘం)గా

**తెలంగాణ కార్యదర్శిగా పెర్క సునీత**



కొనసాగుతుందని ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... దేశంలో కొనసాగుతున్న మనువాద బ్రాహ్మణీయ పాలకవర్గం అభివృద్ధి చెందిన ఆధునిక సమాజాన్ని ధ్వసం చేసి తిరిగి పాత బానిస సమాజంలోకి స్త్రీలను నెట్టివేసే కుట్రలకువ్యతిరేకంగా శ్రామిక మహిళా లోకం సంఘటితంగా ఉద్యమించాలన్నారు. ఐపిఓడబ్ల్యూ జాతీయ కన్వీనర్‌గా సంపంగి పద్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా బి పావని, కార్యదర్శులుగా పెర్క సునీత, కోశాధికారిగా ఎం పుణ్యవతి, సహాయ ఉపాధ్యక్షులుగా జరాఖాన్, బానుభేగం బండెల అరుణ, బొనుగుల లలితను ఎన్నుకున్నారు. ఇఫ్టూ షేక్ షావలి, రైతు కూలి సంఘం నకిరేకంటి చిట్టిబాబు, దక్షిణ భారతదేశ రాజకీయ సమాఖ్య మహ్మద్ రషీద్ ,ఎఐఎఫ్‌టియు సుధాకర్ తదితరులు నూతన కమిటి సభ్యులను అభినందించారు.

## మల్కాజ్ గిరి పార్లమెంట్ నుండి అవకాశం కల్పించండి

**మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్**



హైదరాబాద్, మేజర్ న్యూస్: మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి ఎంపీగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని కోరుతూ టి పి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ను మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ విజ్ఞప్తి చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని పార్టీ అధిష్టానం సూచించడంతో మాజీ ఎమ్మెల్సీ మల్కాజ్ గిరి పార్లమెంటరీ నియోజకవర్గం నుండి ఎంపీగా పోటీ చేసేందుకు దరఖాస్తు చేసుకున్నారు. అనంతరం మహేష్ కుమార్ గౌడ్ కలిసి తన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయాలని విజ్ఞప్తి చేశారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన వారిలో కాంగ్రెస్ నాయకులు ఎం. సత్యం గౌడ్ కూడా ఉన్నారు.

## బాధ్యతలు చేపట్టిన హర్కర వేణుగోపాల్



దుండిగల్ మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక సలహాదారులుగా నియమితులైన హర్కర వేణుగోపాల్ గురువారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో విజయంతో అధికార పగ్గాలు చేజిక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ వచ్చే లోక్ సభ సమరంపై దృష్టి పెట్టిందని అన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలువునిచ్చారు.

# గౌడ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: మంత్రి పొన్నం ప్రభాకర్



కాప్రా,మేజర్ న్యూస్ : గౌడ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మేడ్చల్ మల్కాజిగిరి వారి ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను గురువారం రాష్ట్ర బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాటి, ఈత చెట్లను నరికి వేసేందుకు సులువుతరం చేస్తూ 2018 లో జారీ చేసిన జి.ఓ 137ను రద్దు చేయాలని కోరుతూ మంత్రికి గౌడ సంఘం నాయకులు వినతి పత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి, ఎక్సైజ్ శాఖ మంత్రి, అధికారులతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు తాళ్ళ ఆనంద్ గౌడ్, ముత్యం ముఖేష్ గౌడ్, వేముల కేశవనాదం గౌడ్, మిట్టపల్లి విజయ్ గౌడ్, రామకృష్ణ, కనక రాజ్ గౌడ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసి ప్రధాన కార్యదర్శి కోట రాజు గౌడ్, ఎల్గాని వెంకటేష్ గౌడ్, మల్లారవు అర్జున్ గౌడ్, ప్రకాష్ గౌడ్, రుషికేశ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలం కబ్జాపై ఫిర్యాదు



కాప్రా,మేజర్ న్యూస్ : కాప్రా డివిజన్ పరిధిలో వంపుగూడ గ్రామం సర్వే నంబర్ 102 ప్రభుత్వ స్థలం కబ్జాపై గురువారం కాప్రా తహశీల్దార్ కార్యాలయము లో మేడ్చల్ జిల్లా ఎస్సీ విభాగం అద్యక్షులు పత్తి కుమార్ ,కాప్రా డివిజన్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు నాగ శేషు లు డిప్యూటీ తహసీల్దార్ కు ఫిర్యాదు చేశారు. అనంతరం పత్తి కుమార్ మాట్లాడుతు ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు అధికారులు కృషి చేయాలని కోరారు లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమములో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగరాజు బట్టల శ్రీనివాస్ కందుకూరి రాజు ఆరిఫ్ షాబుద్దీన్ శ్రీధర్ రెడ్డి జీవన్ తధీతరులు పాల్గొన్నారు.

## ఈ బడ్జెట్ అభివృద్ధికి సోపానం : మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ దేశ అభివృద్ధి సంక్షేమానికి కొనసాగింపుగా మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ అభివర్ణించారు. వికసిత భారత్ కి మూల స్తంభాలైన యువత, పేదలు, మహిళలు, రైతుల సాధికారతకు ఈ బడ్జెట్ కృషి చేస్తుందని అన్నారు. సామాన్య, పేద మధ్యతరగతి కుటుంబాలపై భారం పడకుండా వారి జీవన శైలిని సులభతరం చేసేదిశగా కేంద్ర ప్రభుత్వం ఈ బడ్జెట్ ని ప్రవేశపెట్టిందని అన్నారు. ప్రగతిశీల బడ్జెట్ ని ప్రవేశపెట్టిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ భారీ సీట్లు గెలిచి ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేసారు.

## రాగా ఫైన్ ఆర్ట్స్ మ్యూజిక్,డ్యాన్స్ ఫెస్టివల్...



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : రాగాఫైన్‌ఆర్ట్స అకాడమీ (రంజని/ వ్యవస్థాపకురాలు),ఇమ్మాయమ్ ఆర్ట్స్ ఆఫ్ మ్యూజిక్ ఆధ్వర్యంలో 10వ ఈవెంట్‌ను త్యాగరాయగానసభలో నిర్వహించారు. ముమ్మారెడ్డి ప్రవీణ కుమార్(ఇటీవల ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసారు),కేంద్రీయ విద్యాలయ భువనగిరి ప్రిన్సిపాల్ చంద్రమౌళి,కేంద్రీయ విద్యాలయం బేగంపేట్ శంకర్‌రామిశెట్టి,హేమప్రసాద్.ఎస్(ధరణి కన్‌స్ట్రక్షన్స్) పాల్గొన్నారు.పిల్లలకు స్టడీతో పాటు కళలు నేర్పించాలని,రంజని మేడం మోటివేషన్‌తో భరతనాట్యంలో శిక్షణ ఇస్తూ బాలలను మంచి స్టేజ్‌కు తీసుకువస్తున్నారని రంజనిని ముమ్మారెడ్డి ప్రవీణ్‌కుమార్ అభినందించారు.సప్తస్వర మ్యూజికల్స్ అధ్యక్షుడు బీఎస్ చక్రవర్తి మ్యూజిక్ క్యాక్రమాన్ని సమన్వయం చేసారు.రంజని సినీగీతాలను మధురంగా ఆలపించారు.బాలల భరతనాట్యం మనోహరంగా సాగింది.ఈకార్యక్రమంలో రాగనాట్య అవార్డ్సు-2024ప్రదానం చేసారు.

# అంచనాలకు ఆమడ దూరంలో బడ్జెట్



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ అంచనాలను అందుకోలేకపోయిందని అపోలో గ్రూప్ హాస్పిటల్స్ అధ్యక్షుడు డాక్టర్ కే హరి ప్రసాద్ తెలిపారు. ఏది ఏమైనప్పటికీ, దేశం స్థిరమైన వృద్ధికి సిద్ధంగా ఉందని స్పష్టమైందన్నారు. ఆరోగ్య రంగంలో బాలికలకు గర్భాశయ టీకాలు వేయడం స్వాగతించదగిన విషయమన్నారు. గర్భాశయ క్యాన్సర్ అనేది మహిళల్లో ముఖ్యంగా దిగువ మధ్య తరగతి కుటుంబాలలో అత్యంత సాధారణ రకం క్యాన్సర్ అన్నారు. వ్యాక్సిన్ దీనిని నివారిస్తుందన్నారు. ఇది ఆరోగ్య సంరక్షణ రంగంలోనే కాకుండా సామాజిక, ఆర్థిక రంగంపై కూడా సానుకూల ప్రభావం చూపుతుందన్నారు. తల్లి, శిశువు ఆరోగ్యంపై దృష్టి పెట్టడం మంచిదేనన్నారు. దేశ ఆరోగ్య సూచికను మెరుగుపరుస్తుందని తెలిపారు. అందరికీ నాణ్యమైన ఆరోగ్యం కోసం ఆయుష్మాన్‌భారత్ గొప్ప కార్యక్రమం అన్నారు. ఇది దేశవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణను మారుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన ఎడ్ల సుధాకర్ రెడ్డి





హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును తెలిసిన అంబర్పేట టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎడ్ల సుధాకర్ రెడ్డి. గురువారం అసెంబ్లీలో స్పీకర్ చాంబర్లో ఎమ్మెల్యేగా ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన కేసీఆర్. ఈ సందర్భంగా ఎడ్ల సుధాకర్ రెడ్డి కెసిఆర్ ని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



బాలోత్సవ్ : మాడపాటి హనుమంతరావు బాలికల పాఠశాలలో జాతీయ సైన్స్‌దినోత్సవాన్ని నిర్వహించారు.డా.కేవీరావు సైంటిఫిక్ సొసైటీ (సుందరయ్యవిజ్ఞానకేంద్రం)బాలోత్సవ్‌నిర్వహించింది.భూపతివెంకటేశ్వర్లు,సోమయ్య,మమత,నవీన్ ,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కార్పొరేట్లకు దోచిపెడుతున్న మోడీ సర్కార్

**నిర్మలా సీతారామన్ ప్రసంగం అబద్ధాలపుట్ట ▶▶ ఏఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్‌జిత్ కౌర్ ధ్వజం**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :దేశ సంపదను పెట్టుబడిదారులకు కార్పొరేట్లకు నరేంద్ర మోడీ ప్రభుత్వం దోచిపెడుతున్నదని ఆల్ ఇండియాల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఎఐటియుసి) జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్‌జిత్ కౌర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న, అమలు చేస్తున్న శ్రామిక తిరోగమన విధానాలను తిప్పికొట్టేందుకు ఈ నెల 16న దేశవ్యాపితంగా సార్వత్రిక సమ్మె నిర్వహిస్తున్నట్లు వెల్లడిచారు. కేంద్ర కార్మిక సంఘాలు, కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో దేశవ్యాపితంగా నిర్వహిస్తున్న సమ్మెలో భాగంగా వివిధ రూపాల్లో ఆందోళనలు గ్రామీణ బంద్, ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మెడలు వంచాలని పిలుపునిచ్చారు. ఎఐటియుసి రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఈ నెల 16న కార్మిక సంఘాలు, కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించనున్న సదస్సును విజయవంతం చేయాలని గురువారం సత్యనారాయణ రెడ్డి భవన్, హిమాయత్‌నగర్‌లో సదస్సు జరిగింది. ముఖ్యఅతిగా పాల్గొన్న అమర్‌జిత్ కౌర్ మాట్లాడుతూ పార్లమెంటులో ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ శ్రామికవర్గానికి, ప్రజలకు ఎంతమాత్రం దోహదం చేయదని ఎద్దేవ చేశారు. పార్లమెంట్ సాక్షిగా నిర్మలాసీతారామన్ చేసిన ప్రసంగం అబద్ధాల పుట్టగా అభివర్ణించారు. వేతనాలు పెంచకుండా, ఉపాధి కల్పించకుండా ఉద్యోగాలు ఇవ్వకుండానే ఉద్యోగాలు ఇచ్చామని పార్లమెంటులో పచ్చి అబద్ధాల ప్రసంగం కొనసాగించటం సిగ్గుచేటన్నారు. కేంద్రబడ్జెట్ ఆదానీకి, అంబానీకి తప్ప శ్రామికవర్గానికి ప్రజలకు ఎంతమాత్రం మేలు చేసే విధంగా లేదని ఆరోపించారు. 50శాతం పేదరికి తొలిగిపోయిందని నిర్మలా సీతారామన్ ప్రకటించటాన్ని అమర్‌జిత్ కౌర్ తప్పుబట్టారు. వేతనాలు 50శాతం పెరిగాయని, కాంట్రాక్ట్ విధానాన్ని తొలగించి రెగ్యులరైజ్ చేసామని ఘోరమైన అబద్ధాలు చెప్పారని ఆరోపించారు. 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని గద్దెనెక్కి సర్కార్ విద్యావంతులెన నిరుద్యోగులతో చెలగాటం ఆడుతుంది తప్ప ఒక్క ఉద్యోగం ఇచ్చిన దఖాలాలు లేవని అన్నారు. రైతుల ఆత్మహత్యలు నివారించటంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని నేషనల్ క్రైమ్ బ్యూరో రికార్డు ప్రకారం ఆత్మహత్యలు పెరిగాయని ఆరోపించారు. రైతుల జీవితాలు దుర్మర్గంగా మారాయని ఆరోపించారు. నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ఎన్నికల కోసం ప్రవేశపెట్టిన డాక్యుమెంట్‌గా అమర్‌జిత్‌కౌర్ అభివర్ణించారు. యూనియన్ పెట్టుకునే హక్కు లేకుండా సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేయకుండా, 4 కోడ్‌లను తీసుకొచ్చి కార్మిక హక్కులపై ఉక్కుపాదం మోపిందని ధ్వజమెత్తారు. రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తుందని కేంద్ర ప్రభుత్వానికి అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారని చెప్పారు. అయోధ్యలో మందిరం పూర్తికాకుండానే రామమందిర ప్రారంభోత్సవం చేసి రాముని పేరిట రాజకీయం చేస్తూ మళ్ళీ ఎన్నికల్లో విజయం సాధించాలన్న దుర్భిద్ధితో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందని అమర్‌జిత్ కౌర్ పద్దారు. ప్రధాని నరేంద్ర మోడీ కార్మికుల ప్రజల పక్షాన లేడని, ఆదానీ, అంబానీ వైపు ఉన్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. సభకు అధ్యక్షత వహించిన ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు యం.డి.యూసుఫ్ మాట్లాడుతూ అన్ని సెక్టార్‌లతో పాటు గ్రామీణ సమ్మె నిర్వహించాలని కార్మికవర్గానికి, ప్రజలకు పిలుపునిచ్చారు. 73 రకాల పనిచేసే వారికి 73 రకాల జి.ఓ. జారీ చేయకుండా కార్మిక వ్యతిరేక చర్యలకు పాలకులు పాల్పడుతున్నారని విమర్శించారు. ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్ మాట్లాడుతూ కార్పొరేట్‌లకు పెట్టుబడిదారులకు మేలుచేసే విధంగా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. రైతులకు గిట్టుబాటు ధర లేకుండా రైతు వ్యతిరేక 3 చట్టాలను తీసుకొచ్చిందని విమర్శించారు. కులాల మధ్య, మతాల మధ్య చిచ్చుపెట్టి మతోన్మాదాన్ని రెచ్చగొడుతుందని విమర్శించారు. ఇప్పటికి 47కోట్ల మంది కట్టెలతో వంట చేసుకుంటున్నారని, ఇంతకంటే పేదరికానికి ఉదాహరణ ఏమిటని బాల్‌రాజ్ నిలదీశారు. పేదల, కార్మికుల, రైతు వ్యతిరేక ప్రభుత్వ మోడీని గద్దె దించేందుకే ఈ నెల 16న నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తొలుత ఎఐటియుసి రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి యం.నర్సింహ్మా స్వాగతోపన్యాసం చేయగా వేదికపై బి.చంద్రయ్య, పి.ప్రేంపావని, ఎఐటియుసి సీనియర్ నాయకులు వి.యస్.బోస్, రామాంజనేయులు, ఓరుగంటి యాదయ్య వేదికపై ఆశీనులుకాగా ఎఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి వందన సమర్పణ చేశారు.

# సర్జరీ లేకుండా ఫిజియోథెరపీతో దీర్ఘకాలిక వ్యాధులు నయం

**▶▶ మహేస్ ఫిజియోథెరపి సెంటర్ సందర్శనలో ▶▶ స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్**

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమంచి సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగ స్వాములు కావాలని అందులో భాగంగా ప్రతి విభాగంలో ప్రజలకు సేవా భావంతో సేవలు అందించాల్సిన అవసరం ఉందని స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు, సామాజిక సేవకులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. నేర్చుకున్న వృత్తిని సేవా భావంతో నిర్వహించి నామ మాత్రపు ఫీజులతో వైద్య సేవలు అందించడానికి ఎలాంటి ఆపరేషన్లు, మందులు లేకుండా కేవలం ఫిజియోథెరఫి నిష్టాతులచే రోగాలు నయం చేసేందుకు ముందుకు వచ్చిన మహేస్ ఫిజియోథెరపీ నిర్వాహకులు అభినందనీయులన్నారు. మారుతున్న జీవన విదానానికి అనుగుణంగా పెరిగిపోతున్న వ్యాధులను నయం చేయచేసుకోవడానికి పరీక్షల పేరుతో లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సిన దుస్తితి నేడు ఉందని ముందు జాగ్రత్త పాటించి వ్యాధులను నయం చేసుకోవడానికి కాలనీల వాసులు ముందుకు సాగాలని సంజయ్‌కుమార్ సూచించారు. వనస్థలిపురం గణేష్ టెంపుల్ కెనరా బ్యాంక్ పక్కన ఏర్పాటు చేసిన మహేస్ ఫిజియోథెరపీ సెంటర్‌ను సంజయ్‌కుమార్ సందర్శించి మారుతున్న జీవన విదానానికి అనుగుణంగా ప్రతి ఒక్కరు పని వత్తిడికి లోనవుతున్నారని అలాంటి వారికి ఫిజియోథెరపి చికిత్స ఎంతో ఉపయోగకరమన్నారు. రోగికి వైద్యులు అందించే మంచి వైద్య సేవలతోనే సగం రోగం నయమవుతుందని, రోగికి మంచి పలకరింపు ఉపశమనం పొందే మాటలతోనే సగం రోగం నయమవుతుందన్నారు. ఎలాంటి దీర్ఘకాలిక వ్యాధులకైనా సర్జీరీ లేకుండా విదేశీ



టెక్నాలజీతో అత్యాధునిక పరికరాలతో ఫిజియోథెరపీ వైద్య సేవలు అందించడానికి మహేస్ ఫిజియోథెరిపీ లైఫ్‌ను ప్రారంభించిన నిర్వాహకులు డా. మహేష్‌ను సంజయ్ కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా డా. మహేష్ మాట్లాడుతూ వనస్థలిపురం పరిసర ప్రాంత వాసులకు దీర్ఘకాలిక వ్యాధులకు సైతం ఫిజియోథెరపితో మంచి వైద్య సేవలు అందించడమే ధ్యేంగా మహేస్ ఫిజియోథెరపి సెంటర్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. నామ మాత్రపు ఫీజులతో నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో మహేస్ ఫిజియోథెరపి సెంటర్ ముందుకు సాగుతుందని ఆయన వివరించారు. మహేస్ ఫిజియోథెరపి సెంటర్ నిర్వహణలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి కాలనీల వాసులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించనున్నట్లు డా. మహేష్ తెలిపారు.

# పనుల్లో నాణ్యత పాటించాలి : కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, అభివృఎద్ధి పనుల్లో నాణ్యతను పాటించాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని దత్త్రతయ కాలనీలో సీసీ రోడ్ల కొరకు గతంలో ముప్పై ఐదు లక్షల రూపాయల నిధులు మంజూరై జరుగుతున్న సీసీ రోడ్డును డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ , ఏఈ శ్రావణి గారితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ దత్త్రతయ కాలనీలో సీసీ రోడ్ల కొరకు నిధులు మంజూరైన గల్లీలలో చాలా వరకు నిర్మాణ పనులు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిఉన్న పెండింగ్ పనులను కూడా నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. పూర్తయిన సీసీ రోడ్లను మంచిగా క్యూరింగ్ చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో శంకర్ గౌడ్, సత్యనారాయణ, వెంకటేష్ గౌడ్, మురళి కృఎష్ణ, శ్రీధర్, శేఖర్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో దస్తకారీ హాత్ సమితి రెండవ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్



హైదరాబాద్ మేజర్ న్యూస్ : గత సంవత్సరం మొదటి క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ అద్భుతమైన విజయం సాధించిన తర్వాత, దస్తకారి హాత్ సమితి దాని రెండవ ఎడిషన్‌తో వైబ్రెంట్ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్‌ను తిరిగి హైదరాబాద్లో ఆవిష్కరించబోతున్నట్లు ప్రకటించింది. ఈ ఈవెంట్ సాంప్రదాయ హస్తకళ మరియు వినూత్న డిజైన్‌ల యొక్క అద్భుతమైన సమ్మేళనంగా ఉంటుంది, విస్తృఎత శ్రేణి ఉత్పత్తులు మరియు అనుభవాలను కలిగి ఉంటుంది ఈ ఎగ్జిబిషన్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ స్ట్రీట్ నంబర్ 19, టెలికాం నగర్ ఎక్స్‌టెన్షన్, గచ్చిబౌలిలో ఫిబ్రవరి 3 నుండి 11వ తేదీ 2024, ఉదయం 11 నుండి రాత్ర 8 గంటల వరకు జరుగుతుంది.దీనికి ఏ విధమైన ప్రవేశ రుసుము లేదు. ఈ సంవత్సరం, సాంప్రదాయ మరియు ఆధునిక హస్తకళల విస్తృఎత శ్రేణిని ప్రదర్శిస్తూ సుమారు 90 స్టాల్స్‌ని సందర్శకులు తిలకించవచ్చు. వీవ్స్, హ్యాండ్ బ్లాక్ ప్రింట్లు, ఎంబ్రాయిడరీలు మరియు గడ్డి, వెదురు, లోహం, కలప మరియు మరిన్ని వంటి మెటీరియల్‌లలో వివిధ రకాల క్రాఫ్ట్‌లు ఇందులో ఉంటయి. ఎగ్జిబిషన్‌లో ఆభరణాలు, స్టేషనరీ, సిరామిక్, టెర్రకోట వస్తువులు మరియు గోండ్, కాళీఘాట్, ఫాడ్స్, పట్టచిత్ర మరియు పిచ్వాయిస్ వంటి సాంప్రదాయక కళారూపాలు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన గిరిజన వెదురు క్రాఫ్ట్ , న్యూ ఢిల్లీ నుండి బ్రాస్ మరియు పేపర్ క్రాఫ్ట్స్, గుజరాత్ నుండి మట్టి మరియు తోలు పనులు, కర్నాటక నుండి పీపల్ లీఫ్ మరియు చెనాపట్న బొమ్మలు వంటి ప్రత్యేకమైన చేతిపనులు, మహారాష్ట్ర నుండి రాగి ఎనామెల్, గోల్డెన్ గ్రాస్ మరియు సిరామిక్ క్రాఫ్ట్స్, మరియు భారతదేశం నుండి వివిధ క్రాఫ్ట్స్. అలాగే ఈ ఎగ్జిబిషన్‌లో రాజస్థాన్‌లోని బార్మర్‌కు చెందిన అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన జానపద కళాకారుడు లతీఫ్ ఖాన్ మంగనియర్ రాజస్థానీ జానపద సంగీతం మరియు కల్బెలియా నృఎత్యం యొక్క ప్రత్యక్ష ప్రదర్శనలు కూడా ఉంటాయి.అని సృఎజనాత్మక ప్రదర్శన దస్తకారీ హాత్ సమితి వ్యవస్థాపక అధ్యక్షురాలు, మరియు ప్రసిద్ధ సామాజిక మరియు రాజకీయ కార్యకర్త జయ జైట్లీ తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తీసుకున్న సంచలన నిర్ణయం పట్ల రాష్ట్ర మాల మహానాడు దళిత నాయకుడు బత్తుల రవి హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఇక పై నంది అవార్డును ప్రజా గాయకుడు, ఉద్యమకారుడు గద్దర్ పేరిట అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. దీనిపై ప్రజా సంఘాలు, దళిత సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అందులో భాగంగా బత్తుల రవి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ప్రజా యుద్ధనౌక గద్దర్ కీలకంగా వ్యవహరించారని, సీఎం రేవంత్ రెడ్డి, గద్దర్‌ను ప్రజలకు మరింత చేరువ చేశారని కొనియాడారు.



'మానస'కు అభినందన : బతుకమ్మకుంట శాఖా గ్రంథాలయం(తార్నాక)కి వస్తూ ఉద్యోగం కోసం చదువుకుంటున్న మానస విజయాన్ని సాధించింది.రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన సాఫ్ట్‌నర్స్ జాబ్స్‌లో విజయం సాధించింది.ఈమేరకు గ్రంథాలయ ఉద్యోగి నరేంద్ర హర్షం వ్యక్తం చేసారు.చిక్కడపల్లి సిటీసెంట్రల్ లైబ్రరీలో ఈ సందర్భంగా మానసను హైదరాబాద్ గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.పద్మజ అభినందించి సత్కరించింది.ఈ వేడకలో గ్రంథాలయ ఉద్యోగులు-అవినాశ్ శాస్త్రి,వెంకటేశ్వర్‌రెడ్డి,వెంకటేశ్ యాదవ్ ,మదన్‌మోహన్ పాల్గొన్నారు. -ముషీరాబాద్,మేజర్‌న్యూస్

## ఆర్థిక ఇబ్బందులతో ప్రజా భవన్ ముందు ఆటో దహనం చేసిన ఆటోడ్రైవర్



సోవ ాజిగ ాడ/వే ంజర్ న్యూస్: ఆర్థిక ఇబ్బందుల కారణంగా మద్యం మత్తులో తన జీవనోపాధికి మార్గంగా ఉన్న ఆటోను గ ు ం ు వా ం ం పంజాగుట్టలోని ప్రజా భవన్ ముందు సాయంత్రం డీజిల్ టాంక్ కి నిప్పు పెట్టీ తగల బెట్టాడు మియా పూర్ కి చెందిన దేవ్లా నాయక్ . దీంతో విషయం గమనించిన అక్కడే విధులు నిర్వహిస్తున్న పోలీసులు ఆటో కి వున్న మంట లను అదువు చేసి ,వాహనాన్ని పోలీస్ స్టేషన్ కి తరలించారు. బాధిత వ్యక్తి మహబూబ్నగర్ జడ్చర్ల కి చెందిన దేవ్లా నాయక్ (45) జీవనోపాధి కోసం హైదరాబాదు కు వచ్చి మియాపూర్ లో తన ఇద్దరు కుమారులు ఒక కూతురు తో కలిసి వచ్చి నివాసం ఉంటున్నాడు. గత కొద్దరోజులుగా తీవ్రమైన ఆర్థిక సమస్య లను ఎదుర్కొంటున్నట్లు తెలిపాడు . గతంలో మాదిరిగా ఆటో ద్వారా సరైన ఆదాయం లేకపోవడంతోటి తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నానని, తన బాధను ఎవరికి చెప్పాలో అర్థం కాక గురువారం మద్యం తాగి తన ఆటో తో ప్రజాభవన్ కి చేరుకుని వాహనాన్ని దగ్ధం చేసినట్లు తెలిపాడు. బాధితుడికి కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం అతని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## బస్తి బాధితులకు అండగా ఉంటాం...



ముషీరాబాద్ మేజర్ న్యూస్ గాంధినగర్ డివిజన్ లోని శ్రీ స్వామి వివేకానంద నగర్ బస్తి లో ఇళ్లను కోల్పోయిన బాధిత కుటుంబాలను పరామర్శించారు గాంధినగర్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ బిజెపి నగర యువ నాయకులు ఎ.వినయ్ కుమార్ బాధితులతో మాట్లాడుతూ, త్వరలోనే ప్రత్యామ్నాయ ఏర్పాటు కొరకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ ఏర్పాటును మొదలు పెట్టేందుకు కలెక్టర్కి కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ఆదేశించారని.అదే విషయాన్ని తాము స్వయంగా ముషీరాబాద్ వెంకటలక్ష్మి నీ కలిసి సమిక్షించామని తెలిపారు.ప్రక్రియ మొదలైందని సాధ్యమైనంత వరకు మరో 10 రోజుల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను కేటాయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారనీ వివరించారు. భాధలో వున్న మహిళలను ఒదర్చి, నచ్చచెప్పారు. డివిజన్ అధ్యక్షుడు జి.అరుణ్ కుమార్,సంపత్ యాదవ్,ప్రవీణ్ మరియు బస్తి వాసులు శ్యామ్ సుందర్,అశోక్, జ్ఞానేశ్వర్ ,ఆనంద్ రావు,మహిళలు భారతి,సువర్ణ,కన్యాకుమారి,భాగ్య లక్ష్మి,స్వప్న,ఝాన్సి,ఇందు, పూజ రేఖ.. పలువురు పాల్గొన్నారు.

## రియల్‌మి 12 ప్రో సెల్‌ఫోన్‌ల ఆవిష్కరణ

హైదరాబాద్, మేజర్‌న్యూస్: ప్రముఖ చరవాణి సంస్థ రియల్‌మి తమ నూతన ఉత్పత్తులను ఆవిష్కరించింది. రియల్‌మి 12ప్రో 5జి, రియల్‌మి 12 ప్రో ప్లస్5జి పేరిట రెండు మోడళ్లను వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చింది. బుధవారం బంజారాహిల్స్ తాజ్ డెక్కన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రియల్‌మి ఇండియా సంస్థ ప్రొడక్ట్ మేనేజర్ బుజూల్ కొచర్ ఈ మోడళ్లను ఆవిష్కరించారు.

## 22 నుంచి 26 వరకు బెంగళూరులో ఇండియా ఉడ్ 24

హైదరాబాద్, మేజర్‌న్యూస్: బెంగళూరు ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఉడ్ వర్కింగ్, ఫర్నిచర్ ప్రొడక్షన్ టెక్నాలజీపై 'ఇండియా ఉడ్ 2024' ఫిబ్రవరి 22 నుంచి 26 వరకు జరగనుంది. ఇది ఇండియా ఉడ్ 13వ ఎడిషన్. ఈ ప్రదర్శనలో 950కి పైగా కంపెనీలు, 50కి పైగా దేశాల నుంచి 75 వేలకు పైగా స్క్వేర్ మీటర్ల ఎగ్జిబిషన్ ప్రాంతం. ఈ ఈవెంట్ తాజా ఆవిష్కరణలు, సాంకేతికతపై ఒక అవగాహన అందిస్తుంది. ఎన్నో నెట్ వర్కింగ్ అవకాశాలను కూడా అందిస్తుంది. ఇండియా ఉడ్ 2024 అనేది ఈవెంటర్ చరిత్రల అతిపెద్దది. ప్రపంచంలో ఉన్న పరిశ్రమ నాయకులు, సాంకేతికత సరఫరాదారులు, కొనుగోలుదారులను ఒకచోట చేర్చుతుంది. ఇది నిపుణులు, ఆలోచనా నాయకులు నేతృత్వంలోని సెమినార్లు, వర్క్‌షాప్‌లు, ప్యానెల్ చర్చల సమగ్ర లైనప్‌ను కలిగి ఉంది. అత్యాధునిక మెషినరీ, టెక్నాలజీ, మెటీరియల్స్, సామాగ్రి, ఫిట్టింగ్‌లు, హార్డ్‌వేర్, కాంపోనెంట్‌లు, పరిశ్రమ సేవలు కలవు.

## వెంకయ్య నాయుడును అభినందించిన జెట్టి కుసుమ కుమార్



హైదరాబాద్, మేజర్ న్యూస్: భారత మాజీ రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు ను టీపీసీసీ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్టి కుసుమ కుమార్ అభినందించారు. 20 24 పద్మ అవార్డుల సందర్భంగా మాజీ రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడుకు పద్మ విభూషణ్ పురస్కారం పొందిన సందర్భంగా జెట్టి కుసుమ కుమార్ బొకే అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జెట్టి కుసుమ కుమార్ మాట్లాడుతూ ముప్పవరపు వెంకయ్య నాయుడు రైతు కుటుంబంలో జన్మించి అంచెలంచెలుగా ఎదిగి ఉపరాష్ట్రపతి స్థాయిలో పనిచేసిన తెలుగువారి అభిమాన నటుడని కొనియాడారు. బహుభాషా కోవిదునిగా ముప్పవరపు వెంకయ్య నాయుడు కు అత్యున్నత పద్మ విభూషణ్ పురస్కారం లభించడం తెలుగుజాతి చేసుకున్న అదృాఎష్టం అని కొనియాడారు. ఇప్పటి తరం నాయకులు ముప్పవరపు వెంకయ్య నాయుడు ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగితే అత్యున్నత శిఖరాలు అధిరోహించగలరని అన్నారు.

# యుద్ధవ్యూహాలు



ముసీరాబాద్,మేజర్‌న్యూస్ : తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల నగారా చేస్తున్న అయోమయాన్ని 'ఆర్ద్ర' ఇలా పేర్కొన్నారు."పదేళ్ళు వీచిన గాలి మాయ మైంది... కొత్తగాలి కుదుట పడకముందే..మళ్ళీ ఎన్నికల నగారా ..ఇక్కడ నేతలను ఉక్కిరిబిక్కిరి చేస్తుంది..ఇచ్చిన హామీల మాటో అని ప్రతిపక్షం గిల్లుత ంటే ...ఢి ల్లీగొంత ం సమాధానమవుంది ప్రభుతకు.. ప్రధాని కుర్చీపై ఎగిరే విజయపతాకమెవరిదో ఊరిస్తుంది...ఒకవైపు న్యాయ యాత్రలు,మరోవైపు రామమందిరాలు...తవ్వితీసే శివాలయాలు.. తెలంగాణలోనూ కాసాయం ప్రతి ఇంటిపై ఎగిరి ఇంట్లోదీపాలై అక్షింతలైనాయి..మరోవైపు... గెలిచిన ఎన్నికల్లో అధినేత పాదముద్రలు ఊపిరినిస్తున్నాయి.కుర్చీముందు బొక్కాబోర్లాపడ్డ ఉద్యమనేతలు కుంటుతూ,మూల్గుతూ కూడా ధిక్కాస్వరం విన్పిస్తున్నారు గెలుపుపై ధీమాగా నవ్వులు చిందుతున్నారు.రాజ్యాంగస్ఫూర్తి,స్వేచ్ఛ,మతసహనం దేశపాలనను నిర్దేశిస్తుంటే...దేశ ఆత్మ హిందూత్వాన్ని కలవరిస్తుంది..రాజకీయాల తన్నులాటను నేతలకు వదిలేసిసామాన్యుడు బతుకుపోరులోతలమునకలై పోయాడు..నేతలు యుద్ధ వ్యూహాలతో ..ఓటరు బతుకు ఊపిరి బాటలో..!!(ఆర్ద్ర)"



అసెంబ్లీ స్పీకర్ సమక్షంలో గురువారం గజ్వేల్ ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.
కాప్రా,మేజర్ న్యూస్ :

## శివ్ నాడార్ యూనివర్సిటీ ప్రవేశాలకు నోటిఫికేషన్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: శివ్ నాడార్ యూనివర్సిటీ, చెన్నై అండర్ గ్రాడ్యుయేట్ కార్యక్రమానికి 2024-25 సంవత్సరానికి ప్రవేశాలను తెరిచింది. చేరబోయే అభ్యర్థులందరికి చేరిక, సౌకర్యాన్ని పెంపొందించడానికి విశ్వవిద్యాలయం శివ్ నాడార్ యూనివర్సిటీ కామన్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (ఎస్ఎన్‌యుసిఈఈ) 2024ని కలిగి ఉంది. ఈ కంప్యూటర్ ఆధారిత అఫ్‌లైన్ పరీక్ష ప్రపంచమంతటా అందుబాటులో ఉంటుంది. అది విద్యార్థులందరికీ పరీక్ష కోసం వారికి నచ్చిన స్థానిక కేంద్రాన్ని ఎంచుకోవడానికి అవకాశాన్నిస్తుంది. అంతర్జాతీయ విద్యార్థులను ఆకట్టుకోవడానికి యూనివర్సిటీ దుబాయిలో ఒక పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. 2018 ఆమోదించిన తరువాత 90 సంవత్సరాల తరువాత (1928లో అన్నామలై యూనివర్సిటీ చట్టం నుండి) తమిళనాడులో శాసనం చేయబడిన మొదటి రాష్ట్ర-ప్రైవేట్ విశ్వవిద్యాలయం శివనాడార్ విశ్వవిద్యాలయం చెన్నై. ఈ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్, వాణిజ్యం, ఆర్థిక శాస్త్రాలను కలిగి ఆరు ప్రత్యేక యూజీ కార్యక్రమాలను అందిస్తుంది.

## ఆంధ్రప్రదేశ్‌లో వచ్చే ఎన్నికల్లో టి.డి.పి.యే అధికారంలోకి వస్తోంది-జె. దశరథ్



సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ఃఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ తిరిగి భారీ మెజారిటీతో అధికారంలోకి వస్తోందని, వై.సి.పి.పార్టీకి గడ్డు పరిస్థితులు వచ్చాయని,సి.ఎం.వై.ఎస్.జగన్ ప్రజా వ్యతిరేక,నియంతృత్వ పాలనపట్ల రాష్ట్ర ప్రజలుసైతం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని టి.డి.పి. జాతీయ ప్రచార కార్యదర్శి జె. దశరథ్ చెప్పారు. గురువారం కోఠిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జె. దశరథ్ మాట్లాడుతూ నాడు టి.డి.పి. అధినేత నారా చంద్రబాబు నాయుడు విదేశీ కంపెనీలను తెలుగు రాష్ట్రాల్లో తీసుకురావడంలో ఎంతో కృషి చేసినందున ఘనత కేవలం నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రానికి రాని పలు కంపెనీలు పెద్ద ఏత్తున పలు దేశాలతోపాటు మనదేశంలోని ఆనేక జాతీయ,అంతర్జాతీయ కంపెనీలను సమైక్యా ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులను ప్రోత్సహించడంలో 2014నుంచి 2018వరకు ఎ.పి. సి.ఎం.గానున్న నారా చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేయడంవల్లనే, ఇక్కడ నిరుద్యోగ సమస్య తీరిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో త్వరలో జరిగే అసెంబ్లీ ఏన్నికల్లో వై.సి.పి.కి ఘోర పరాభవం పొందడం ఖాయమని,టి.డి.పి. అధినేత నారా చంద్రబాబునాయుడు సునామీకి దెబ్బకు వై.సి.పి. నేత,సి.ఎం. వై.ఎస్. జగన్ బోర్లపడడం ఖాయమని ఆయన జోస్యం పలికారు.

## మౌంట్ ఫోర్ట్ స్కూల్‌లో ఘనంగా జరిగిన అవార్డ్స్ దినోత్సవ సంబరాలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃసెయింట్ లూయిస్ డిమోంట్ ఫోర్డ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మౌంట్ ఫోర్ట్ స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో అవార్డ్స్ డే సంబరాలు అంబరాన్ని తాకాయి. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ డా. ఎం. తమిళవానన్ పాల్గొని ప్రసంగించారు. అదేవిధంగా బాయ్స్ టౌన్ ఇనిస్టిట్యూషన్స్ రేవ్ బ్రో యేసు ప్రభాహరన్,పాఠశాల ప్రిన్సిపాల్ మోంట్ ఫోర్ట్ స్కూల్‌తోపాటు బాయ్స్ స్కూల్ స్టూడెంట్ లీడర్ ప్రతాప్ పి థామస్,తల్లిదండ్రులు,బాలికలు,విద్యార్థి నాయకుడు షేక్ నజీర్ అలీలు గౌరవ అతిథులుగా విచ్చేశారు. అవార్డు సెషన్ 2023-24 విద్యా సంవత్సరంలో వివిధ సహ పాఠ్య కార్యక్రమాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రదర్శించింది. అవార్డు గ్రహీతలను ముఖ్య అతిథి,ప్రిన్సిపాల్,ఇతర ప్రముఖులు ట్రోఫీలను అందజేసి ఘనంగా సత్కరించారు. రెవ్ బ్రో ఏడ్వర్డ్ బాయ్స్ టౌన్ హైస్కూల్ రెవ్ బ్రో ఆంటోని వైస్ ప్రిన్సిపాల్ బాయ్స్ టౌన్,రెవ. రెవ్ బ్రో బాలా షోరి బ్రో. డేవిడ్ కె. రేవ్ ఫాదర్ టోని,రెవ.బ్రదర్.ప్రాన్సిస్ దర్శకుడు,రెవ్ ఈ సందర్భంగా కురియన్ హాజరై విద్యార్థులను ఆశీర్వదించారు. చివరగా జాతీయ గీతాలాపనతో ధన్యవాద కార్యక్రమం జరిగింది. ప్రారంభంలో చిన్నారులు పలు అంశాలకు సంబంధించిన సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి అందరిని ఎంతో ఆకట్టుకున్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : 11కేవీ సాయినగర్ ఫీడర్‌లో 10:30 గంటల నుండి వరకు 12:30 గంటల వరకు తెలుగు విశ్వవిద్యాలయం, విఎన్‌ఆర్ కాలేజ్ అలాగే 11కేవీ బి బి ఆర్ ఐ టి ఫీడర్. మధ్యాహ్నం 2:30 నుండి 4:30 వరకు విశ్వర్ వ్యాలీ, సత్యం వ్యాలీ, సత్యం టవర్స్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని బాచుపల్లి విద్యుత్ శాఖ అధికారి ఏఈ శాంతకుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## గుంతల రోడ్డుతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు : కార్పొరేటర్ సుజాత నాయక్


కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :నాణ్యత ప్రమాణాలు పాటించి అభివృద్ధి పనులు

చేపట్టాలని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. డివిజన్ పరిధిలోజడ్పీ రోడ్డు నుండి ఇంద్రప్రసాద్ కాలనీ దారిలో రోడ్డు గుంతల మయం కావడంతో 10 లక్షల రూపాయలతో వునరుద్ధరణ చేపడుతున్నట్లు తెలిపారు. ఏ ఈ హేము నాయక్ తో కలిసి గురువారం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డుపై వెళ్లే వాహనదారులు గుంతల మాయమైన రోడ్డుతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కాలనీవాసుల కోరిక మేరకు రోడ్డు మరమ్మతులకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా పది లక్షల రూపాయలు మంజూరు చేయించి పనులను చేపడుతున్నట్లు తెలిపారు. నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో చేపడుతూ త్వరతగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి ,మమత మల్లేష్ గౌడ్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, జానకిరామ్ నాయక్, రామచంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్‌లో నువోకో విస్టాస్ కట్టింగ్ -ఎడ్జ్ రెడీ-మిక్స్ కాంక్రీట్ ప్లాంట్



హైదరాబాద్, మేజర్ న్యూస్ : భారతదేశములోని అయిదవ-అతిపెద్ద సిమెంట్ గ్రూప్, నువోకో విస్టాస్ కార్ప్. లి. ఎప్పుడు సందడిగా ఉండే హైదరాబాదు నగరములో తన 5వ రెడీ-మిక్స్ కాంక్రీట్ ప్లాంట్ ప్రారంభముతో నాణ్యత , సమర్థతకు తన నిబద్ధతను వునరుద్ఘాటిస్తూ మరొక ముఖ్యమైన అడుగు వేసింది. ఈ కొత్త ప్లాంట్ 5వ ప్రాంతములో ఉంది. మేడ్చల్ లో సౌకర్యవంతంగా ఉంటుంది. ఇది నిర్మాణ వస్తువుల కొరకు పెరుగుతున్న ఆ ప్రాంతము యొక్క అవసరాలను నెరవేర్చుటకు నువోకో సామర్థ్యాన్ని విస్తరిస్తుంది. మేడ్చల్ ప్లాంట్ స్థాపన ద్వారా, ఈ కంపెనీ మార్కెట్‌లో తన స్థానాన్ని పటిష్ఠం చేసుకుంటుంది. ఇది 35 కిమీల లోపల ఉన్న మియాపూర్, జీడిమెట్లలో 40 నుండి 60 కిమీల దూరములో ఉప్పల్ పటాన్‌చెరువులో ఉన్న తన ప్రస్తుత సదుపాయాలకు మరొక చేరిక. పారిశ్రామిక, వాణిజ్య, నివాస స్థలాలకు దగ్గరగా ఉన్న మేడ్చల్ అభివృద్ధికి ఎక్కువ అవకాశాన్ని అందిస్తుంది. ప్లాంట్ యొక్క వ్యూహాత్మక స్థానము త్వరిత మార్కెట్ ప్రాప్యతను నిర్ధారిస్తుంది. తద్వారా ట్రాఫిక్ అవాంతరాలను తగ్గిస్తుంది. కార్యాచరణ సమర్థతకు నువోకో యొక్క నిబద్ధతను నెరవేరుస్తుంది. వినియోగదారుల యొక్క ఆవశ్యకతలను పూర్తి చేయుటకు ఈ స్టేట్-ఆఫ్-ది-ఆర్ట్ ప్లాంట్ పూర్తిగా అమర్చబడింది. దీని వలన ఇది ఈ ప్రాంతములోని వివిధ అభివృద్ధి ప్రాజెక్టు కొరకు ఉత్తమ-నాణ్యత కలిగిన కాంక్రీట్ పరిష్కారాలను అందిస్తుంది. ఈ ప్లాంట్ మేడ్చల్, కల్లకల్, శామీర్పేట్, గుండ్లపోచంపల్లి, కొంపల్లి, దూలపల్లి, కాండ్లకోయ వంటి 10-15 కిమీ వ్యాసార్థములో అనేక ప్రాంతాల అవసరాలను పూర్తి చేస్తుంది. అత్యధిక నాణ్యత, పర్యావరణ ప్రమాణాలకు నువోకో కట్టుబడి ఉంటుంది. నూతన ఆవిష్కరణ, సుస్థిరత, వినియోగదారు సంతృప్తిపై దృష్టి కేంద్రీకరిస్తుంది. భారతదేశములోని నిర్మాణ పరిశ్రమ పెరుగుదల, అభివృద్ధికి దోహదపడే నిబద్ధతకు కంపెనీ కట్టుబడి ఉంటుంది.

## స్వర విహారం..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :స్వర విహారం సంస్థ 10వ కార్యక్రమాన్ని త్యాగరాయ గానసభ లో నిర్వహించారు. నట భూషణ్ శోభన్ బాబు నటించిన సినిమాల నుండి గాయనీ గాయకులు పాటలను ఆలపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గా వంశీ రామ రాజు విచ్చేసారు. ఈ సందర్భంగా శ్రీ వంశీ రామరాజు మాట్లాడుతూ తన సంస్థ ప్రారంభోత్సవం శ్రీ శోభన్ బాబు ప్రారంభించారని వారి ప్రతి కార్యక్రమం ఆనాటి నుండి ఈ రోజు సైతం విజయవంతమైన ఎన్నెన్నో కార్యక్రమాలకు శోభన్ బాబు స్ఫూర్తి అన్నారు. స్వర విహారం సంస్థ అధ్యక్షులు రామ్ ద్రోణంరాజు ను అభినందిస్తూ అభిరుచిగల కార్యక్రమాలు చేస్తూ ఈరోజు తన అభిమాన నటులు శోభన్ బాబు గారి హిట్స్ తో షుమారు నాలుగు గంటలు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు అని చెబుతూ తనకెంతో ఇష్టమైన శోభన్ బాబు/ జమున పేరు మీద నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలకు తాను ముందుంటానని ఇలాంటివి మరిన్ని జరపాలని కోరారు. ఈ నాటి ఈ కార్యక్రమం లో సౌభాగ్య లక్ష్మి/జ్ఞానవల్లి వ్యాఖ్యానం తో రక్తి కట్టించారు మరి కొందరు ఔత్సాహికులు గాయనీ గాయకులు ఈ కార్యక్రమంలో శోభన్ బాబు పాటలతో అలరించారు.

## శివాజీ మహారాజ్ జయంతిని జాతీయ సెలవుదినంగా ప్రకటించాలి



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతీయుడి గా మన దేశం కోసం, ధర్మం కోసం పోరాడిన శివాజీ మహారాజ్ అభిమాని. గత సంవత్సరం కాలంగా చత్రపతి శివాజీ మహారాజ్ అనే ఫౌండేషన్ ని స్థాపించిన హైదరాబాద్ కు చెందిన వ్యాపారవేత్త చంద్రశేఖర్ దశరథరావ్ చవాన్. సోమాజీ గూడా ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో మాట్లాడుతూ శివాజీ మహారాజ్ మన దేశం కోసం మన ప్రజల కోసం మన ధర్మం కోసం ఆయన త్యాగాలను ఆయన గొప్పతనాన్ని ప్రతి ఒక్క భారతీయునికి తెలియాలనే ప్రయత్నం భాగంగా అన్ని పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, పార్లమెంట్తో పాటు అన్ని రాష్ట్ర సచివాలయాల్లో చత్రపతి శివాజీ మహరాజ్ ఫోటోను ప్రదర్శించాలి జాతీయ గీతం మాదిరిగానే, పాఠశాలలు, అసెంబ్లీలు, పార్లమెంట్ మరియు ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల సమయంలో శివాజీ మహరాజ్కు అంకితం చేసిన శ్లోకాన్ని తప్పనిసరిగా పాడాలి. ఆయన జయంతి సందర్భంగా నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలకు హాజరై దేశం కోసం చేసిన త్యాగాలను గౌరవించాలి. శివాజీ కోటలను వాటి చారిత్రక ప్రాముఖ్యత మరియు సాంస్కృతిక గౌరవం కోసం వునరుద్ధరించాలి. మరియు సంరక్షించాలి, వాటిని వునర్నిర్మించాలి. ప్రభుత్వం అన్ని శివాజీ కోటలను పర్యాటక ప్రాంతాలుగా గుర్తించాలి. శివాజీ మహారాజ్ విగ్రహాలు దేశవ్యాప్తంగా ప్రతి గ్రామంలో పెట్టాలి. దేశవ్యాప్తంగా శివాజీ విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు ఎటువంటి పరిమితులు లేకుండా అనుమతి ఇవ్వాలి. ఫిబ్రవరి 19వ తేదీని హైందవి స్వరాజ్య అభియాన్ దివస్ మరియు జాతీయ సెలవుదినంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

## హైదరాబాద్ చాప్టర్ చైర్‌పర్సన్‌గా హిమ విద్యా సనగవరపు



హైదరాబాద్, మేజర్ న్యూస్ : ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా - హైదరాబాద్ చాప్టర్ మేనేజింగ్ కమిటీ చైర్‌పర్సన్‌గా సీఎంఏ హిమ విద్యా సనగవరపు ఎన్నికయ్యారు. హైదరాబాదులోని హిమాయత్ నగర్ సీఎంఏ భవన్లో మంగళవారం ఈ ఎన్నిక నిర్వహించారు. ఆమెకు పేరోల్‌తో సహా ఫైనాన్షియల్ అకౌంటింగ్, కాస్టింగ్, టాక్సేషన్ పై రెండు దశాబ్దాల అనుభవం ఉంది. వివిధ సంస్థలు స్వతంత్రంగా నిర్వహించే అంతర్గత ఆడిట్‌లు, హెచ్‌ఆర్ ఆడిట్‌లలో నైపుణ్యం కలదు. గత పదేళ్లుగా ప్రాక్టీస్ కాస్ట్ అకౌంటెంట్‌గా ఉన్నారు. ఎన్జీవోలలో చురుకుగా పాల్గొంటున్నారు. ఇతర ఆఫీస్ బేరర్లుగా వైస్ చైర్‌పర్సన్‌గా సీఎంఏ లావణ్య కందూరి, కార్యదర్శిగా సీఎంఏ ఖాజా జలాల్ ఉద్దీన్, కోశాధికారిగా సీఎంఏ డీ వెంకట రామ్ బాబు, మేనేజింగ్ కమిటీ సభ్యులుగా సీఎంఏ సీఎస్ కీర్తి అగర్వాల్, సీఎంఏ ఎన్ గణేష్, సీఎంఏ ముసునూరి బాల కృష్ణ, సీఎంఏ ఎల్ ఎన్ శృతి కనిగల్పుల, సీఎంఏ ఈవీ ఉషా రాణి ఎన్నికయ్యారు. సీఎంఏ అనగా కాస్ట్ మేనేజ్మెంట్ అకౌంటెంట్.

## బస్టాప్ ను వెంకటేశ్వర కాలనీ వద్దకు మార్చాలి

మంచాల, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 01) : ఆరుట్ల గ్రామ కూడలి వద్ద ఉన్న బస్టాప్‌ను ప్రజల సౌకర్యార్థం వెంకటేశ్వర కాలనీ వద్దకు మార్చాలని కోరుతూ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి గురువారం ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ వద్ద ఉన్న బస్టాప్‌కు పక్కనే బ్యాంకు ఉండడం వలన బ్యాంకుకు వచ్చే ప్రజల ద్విచక్ర వాహనాలు, కార్లు పార్క్ చేయడంతో బస్ డ్రైవర్‌లు ఇబ్బందులకు గురవుతున్నారు.

## గర్భాశయ క్యాన్సర్ టీకాకు కేంద్ర బడ్జెట్ ప్రోత్సాహం

**- అపోలో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సంగీతా రెడ్డి**



హైదరాబాద్, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో గర్భాశయ క్యాన్సర్ టీకా ఆవశ్యకతను గుర్తించడం అభినందించదగ్గ విషయమని అపోలో హాస్పిటల్స్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతా రెడ్డి తెలిపారు. ర్భాశయ క్యాన్సర్ అనేది మహిళలకు తీవ్రమైన సమస్య అన్నారు. ఇది అధిక మరణాలకు, వ్యాధులకు దారితీస్తుందన్నారు. మహిళల ఆరోగ్య సంరక్షణలో ఈ చర్య పురోగతిని సూచిస్తుందన్నారు. తల్లి ఆరోగ్యానికి సమాన ప్రాముఖ్యత ఉందన్నారు. దానిని నిర్లక్ష్యం చేయకూడదన్నారు. గర్భాశయ క్యాన్సర్‌కు వ్యతిరేకంగా 9 నుంచి 14 ఏళ్ల బాలికలకు టీకాలు వేయడాన్ని బడ్జెట్ ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఇది కచ్చితంగా బాలికలకు సకాలంలో టీకాలు వేయడానికి, గర్భాశయ క్యాన్సర్‌ను నివారించడానికి ప్రేరేపిస్తుందని చెప్పారు. మావంతుగా స్త్రీ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని వివిధ కార్యక్రమాల ద్వారా గర్భాశయ క్యాన్సర్ టీకాపై అవగాహన పెంచడానికి ప్లాన్ చేస్తున్నామని తెలిపారు. గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్లో తప్పనిసరిగా బూస్ట్ ఉంటుందన్నారు. తంలో అవగాహన లేకపోవడంతో టీకాలు వేసుకోలేదన్నారు. గత బడ్జెట్ తో పోలిస్తే ఈ బడ్జెట్ లో ఆరోగ్య రంగంలో 12.59 శాతం పెరుగుదల ఉందన్నారు.

## సాహితీవేత్త గోవిందరాజు రామకృష్ణారావు కన్నుమూత



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :ప్రముఖ రచయిత, నాటక కర్త, అనువాదకులు గోవిందరాజు రామకృష్ణారావు గురువారం హైదరాబాదులో కన్నుమూశారు. ఆయన వయసు 95 సంవత్సరాలు. కృష్ణాజిల్లా కాజా లో 1929 సంవత్సరంలో జన్మించిన రామకృష్ణారావు 1950 సంవత్సరంలో మద్రాస్ లో అనువాదకునిగా ఔద్యోగిక జీవితం ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో అధికార భాషా సంఘం కార్యదర్శిగా, అనువాద శాఖ సంచాలకునిగా సేవలందించారు. 1981 సంవత్సరంలో మహాకవి డాక్టర్ సి.నారాయణరెడ్డి అధికార భాషా సంఘం అధ్యక్షులుగా పదవీ స్వీకారం చేసింది మొదలు సినారే సార్వత్రిక విశ్వవిద్యాలయం, తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులుగా ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక మండలి అధ్యక్షులుగా, రాజ్యసభ సభ్యులుగా, తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షునిగా ఏ హోదాలో సేవలు అందించినా గోవిందరాజు రామకృష్ణారావు ప్రత్యేక అధికారిగా సినారె వెంట ఉన్నారు. కథలు, నవలలు, నాటకాలు, బాలసాహిత్య రచనలు, అనువాద రచనలు వెలువరించారు. ఆయనకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. సతీమణి ఈమధ్యనే మరణించారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు అంబర్ పేట స్మశాన వాటికలో అంత్యక్రియలు జరుగుతాయని కుమారుడు రామారావు తెలిపారు. గోవిందరాజు రామకృష్ణారావు మరణం పట్ల తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య ప్రగాఢ సంతాపం తెలిపారు. డా. సి.నారాయణరెడ్డి పరిషత్ అధ్యక్షులుగా సేవలందించిన కాలంలో రామకృష్ణారావు కార్యక్రమ సలహాదారుగా చేసిన కృషి ఎన్న దగిందని అన్నారు. డాక్టర్ సి నారాయణ రెడ్డి కుటుంబం కూడా సంతాపం తెలిపింది.

## నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా :బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తారని స్థానిక కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ తెలిపారు. బాలానగర్ డివిజన్ పరిధిలోని వివిధ బస్తీలు, కాలనీలో సమస్యలపై రాత పూర్వకంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి రమేష్ కు అందజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ స్పందిస్తూ సమస్యలపై వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి సంబంధిత మంత్రుల సహాయంతో సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళ జనరల్ సెక్రటరీ పుష్పారెడ్డి, ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ లక్ష్మయ్య, డివిజన్ అధ్యక్షుడు మధుగౌడ్, మేడ్చల్ మల్కాజిగిరి డిస్ట్రిక్ట్ ఫిషేర్మన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్, సీనియర్ నాయకుడు మోహన్ రెడ్డి, తిరుపతయ్య, వుట్టపక రాము, రాము తదితరులు పాల్గొన్నారు.

# వాస్తవాల నిలువుటద్దం... మూడు దారులు...




హైదరాబాద్, మేజర్న్యూస్ : తెలుగు రాష్ట్రాల రాజకీయాలపై నిజాలను తెలపడంలో రాజీ పడకుండా దేవులపల్లి అమర్ 'మూడు దారులు' పుస్తకం రచించడం అభినందనీయం అని సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ జె.చలమేశ్వర్ అన్నారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జాతీయ మీడియా సలహాదారు, సీనియర్ జర్నలిస్ట్ దేవులపల్లి అమర్ రచించి, రూప పబ్లికేషన్స్ ఇండియా లిమిటెడ్ న్యూ ఢిల్లీ ప్రచురించిన 'మూడు దారులు'(రాజకీయ రణరంగాన భిన్న ధృవాలు) పుస్తక పరిచయ సభ సీనియర్ జర్నలిస్ట్ చక్రధర్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన జస్టిస్ జె.చలమేశ్వర్ మాట్లాడుతూ ఎన్నో డబ్బులు ఖర్చు చేసి ఎన్నికల్లో గెలిచిన రాజకీయ నాయకులు ప్రజాస్వామ్యబద్ధంగా పాలన సాగించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్రకు ముందు పాదయాత్ర తర్వాత తనలో ఎంతో మార్పు వొచ్చిన విషయాన్ని తనతో పంచుకున్నట్లు ఈ సందర్భంగా జస్టిస్ చలమేశ్వర్ గుర్తు చేసుకున్నారు. తెలుగు ప్రజలు పడే కష్టాలు తనకు కూడా తెలుసని అన్నారు. నారా చంద్రబాబు నాయుడు, వైఎస్.రాజశేఖరరెడ్డి, వైఎస్ జగన్మోహన రెడ్డి ఈ ముగ్గురూ ముఖ్యమంత్రులుగా తమదైన ముద్ర వేసుకున్నారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, నూతనంగా ఏర్పడ్డ ఆంధ్రప్రదేశ్

### పుస్తకావిష్కరణ సభలో జస్టిస్ చలమేశ్వర్

రాష్ట్రాల 40 ఏళ్ల ఏళ్ళ చరిత్ర ఈ ముగ్గురితో ముడిపడి వున్న ఈ చారిత్రక పరిణామాలను ఒక సీనియర్ జర్నలిస్టుగా దగ్గర నుంచి పరిశీలించగలిగిన అనుభవాన్ని ఆధారంగా చేసుకుని దేవులపల్లి అమర్, తన అనుభవ సారాన్ని ఈ పుస్తకంలో విస్తరంగా ప్రస్తావించారని అన్నారు. ఎన్టీఆర్, వైయస్సార్, జగన్ మోహన్ రెడ్డిలు పాదయాత్ర ద్వారా ప్రజల్లోకి వెళ్లారని అన్నారు. దేవులపల్లి అమర్ మాట్లాడుతూ మూడు దారులు పుస్తకంలో తాను వాస్తవాన్ని ఎక్కడ వక్రీకరించలేదని అన్నారు. జరిగిన సంఘటనల మీద ఇందులో తన అభిప్రాయాలను వ్యక్తం చేశానన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల చరిత్రను భావి తారలకు ఈ పుస్తకం ద్వారా తెలియజేసే ప్రయత్నం చేశానని అన్నారు. ఢిల్లీలో చాలా మందికి దక్షిణాదిలో ఏం జరుగుతుందనే విషయం తెలియదని, ఆ ప్రయత్నం కూడా వారు చేయరని అన్నారు. ఈ పుస్తకం రాయాలనే ఆలోచనకు ఢిల్లీలో బీజం పడిందని అన్నారు. అనంతరం ముఖ్య అతిథులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ పుస్తక పరిచయ సభకు సమన్వయకర్తగా సీనియర్ పాత్రికేయులు బిఎస్.రామకృష్ణ వ్యవహరించగా సీనియర్ పాత్రికేయులు కల్లూరి భాస్కరం పుస్తక పరిచయం చేసారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో విజయకేతనమే లక్ష్యం : ఎమ్మెల్యే కేపీ.వివేకానంద





కొంపల్లి మేజర్ న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల్లో విజయకేతనమే లక్ష్యంగా బిఆర్ఎస్ పార్టీ కసరత్తులు చేస్తోంది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో గజ్వేల్ ఎమ్మెల్యేగా గెలుపొందిన బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ తో అసెంబ్లీలో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమ అనంతరం నంది నగర్ లోని వారి నివాసంలో గురువారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ స్థానంలో గులాబీ జెండాను ఎగరవేసేందుకు చేపట్టవలసిన కార్యాచరణ, అనుసరించాల్సిన వ్యూహాలపై మేడ్చల్ జిల్లాఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు.

## ఉప్పల్ నియోజకవర్గం ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం



కాప్రా,మేజర్ న్యూస్ : ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్లో విఎన్ఆర్ ఫంక్షన్ హాల్లో ఫిబ్రవరి 4వ తేదీన జరగబోయే పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం గురించి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఉప్పల్ శాసనసభ్యుడు బండారి లక్ష్మారెడ్డి ,చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి గారు, ఎంబీసీ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాసరావు గారు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్ , ముఖ్య నాయకులు, ఉద్యమకారులు పాల్గొన్నారు.

## అయిదుగురు జలమండలి ఉద్యోగుల పదవీ విరమణ



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):జలమండలిలో పనిచేస్తున్న అయిదుగురు ఉద్యోగులు పదవీ విరమణ పొందారు. బోర్డు పరిధిలోని ఓ అండ్ ఎం డివిజన్ - 2 ఏ, 3, 4, 6 లలో ఎస్పీఈలుగా విధులు నిర్వర్తిస్తున్న అయిదుగురు జనవరిలో రిటైర్ అయ్యారు. వారిని ఫిబ్రవరి 1వ తేది గురువారం రోజున ఖైరతాబాద్ లోని బోర్డు ప్రధాన కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. పదవీ విరమణ ద్వారా లభించే గ్రాట్యూటీ వంటి తదితర ప్రయోజనాలు చెక్కు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో పీ అండ్ ఏ జీఎం సరస్వతి, డీజీఎంలు రమేశ్ బాబు, సుజాతతో పాటు పలువురు ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## టౌన్ ప్లానింగ్ టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ యూనియన్ డైరీ విడుదల చేసిన జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):సిటీని ప్రణాళిక బద్ధంగా నిర్మించడంలో టౌన్ ప్లానింగ్ లో పనిచేసిన టెక్నికల్ అధికారులు అందరూ కృషి చేయాలని కమిషనర్ రోనాల్డ్ రోస్ పిలుపునిచ్చారు. గురువారం జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ యూనియన్ ముద్రించిన 2024 సంవత్సరం డైరీ ని కమిషనర్ రోనాల్డ్ రోస్ తన ఛాంబర్ లో విడుదల చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... డైరీ మంచి సమాచారంతో తీసుకువచ్చారని అభినందించారు. ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులందరికీ కమిషనర్ రోనాల్డ్ రోస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ డైరీ విడుదల కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజేంద్ర కుమార్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఈ.బాలనంద స్వామి, ఏసిపి జనరల్ సెక్రెటరీ డి.మల్లేశ్వర్, వైస్ ప్రెసిడెంట్ ప్రకాష్, చైర్మన్ ట్రెజరర్ శ్యాంసన్, ఏ.సి.పి వెంకటరమణ, టి.నర్సింగరావు, శ్రీధర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించడం అదృష్టం: ఏసిపి శంకర్ రాజు



సికింద్రాబాద్, మేజర్ న్యూస్:దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించడం అదృష్టంగా భావించాలని బేగంపేట్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, ఏసిపి శంకర్ రాజు అన్నారు. జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల సందర్భంగా కాలేజ్ ఆఫ్ ఎయిర్ వార్ఫేర్ సిబ్బంధికి రోడ్ సేఫ్టీ అవగాహనను పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా అయన నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలో తప్పనిసరిగా వాహనదారులు పాటించాలన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడిపితే ₹10,000 జరిమానా/లేదా ఆరు నెలల జైలు శిక్షపడుతుందన్నారు. 2023 సంవత్సరంలో మద్యం సేవించి వాహనం నడిపిన సుమారు 18000 మందికి వారి భార్య, తల్లి తండ్రుల సమక్షంలో టి టి ఐ బేగంపేట లో కౌన్సిలింగ్ నిర్వహించామన్నారు. అతి వేగంతో వాహనం నడపటం అత్యంత ప్రమాదకరం అని ఏసిపి వెల్లడించారు. వాహనాలు అతి వేగంతో నడపటం ఎప్పుడూ ప్రమాదకరం అన్నారు. రహదారులపై క్రమశిక్షణగా వ్యవహారించి ....మీ రక్షణ కు, ఇతరుల రక్షణకై వాహనాలను జాగ్రత్తగా నడపాలి అన్నారు. అతి వేగం, ర్యాష్ అజాగ్రత్త డ్రైవింగ్తో ఇతర వ్యక్తుల ప్రాణాలకు ముప్పు కలిగించే విధంగా వాహనాన్ని నడిపితే . 1000 వరకు జరిమానా కట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో 100 మంది సిబ్బంది తో పాటు ఎయిర్ మార్షల్ పి ఎస్ వాడొకర్ కమాండెంట్,మహంకాళి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఉప శంకర్ , అర్ ఎస్ ఐ శ్రీధర్ శ్రీ.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సూర్య

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు
సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.
9494662279
మేనేజర్ - హెచ్ఆర్

సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072